


# నామినేషన్ల స్క్రూటినీ పారదర్శకంగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

2లో...

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 01, డిసెంబర్ 2025 | 16 పేజీలు





- నేటి నుండి నూతన మద్యం దుకాణాల ఓపెనింగ్..
- మద్యం దుకాణాలకు పెరగనున్న స్థానిక ఎన్నికల గిరాకీ
- డిసెంబర్ 31, మేడారం జాతర కలిసి వచ్చిన వైనం
- వరుసగా మూడేసి సెలబ్రేషన్‌లు.. మూడు నెలలు భారీ అమ్మకాలతో కళకళలాడనున్న దుకాణాలు
- నూతనోత్తేజంలో మద్యం నూతన దుకాణాల నిర్వాహకులు..

## నూతన మద్యం దుకాణాలకు కలిసొచ్చిన..

# స్థానిక సమరం

**ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

2025-27 సంవత్సరానికి కేటాయించిన మద్యం దుకాణాలు నేటి నుండి అధికారికంగా తెరుచుకోనున్నాయి. మద్యం దుకాణాలు ప్రభుత్వం విధజంచిన లాటరీ పద్ధతిన నిర్వాహకులు దక్కించుకున్నారు. కాగా నూతనంగా మద్యం దుకాణాలను దక్కించుకున్న నిర్వాహకులు ఒకేసారి మూడు సెలబ్రేషన్స్ కలసి వచ్చాయి. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల సందడి, మరోటి డిసెంబర్ 31 అలాగే సమ్మక్క-సారలమ్మ మేడారం జాతర ఇలా మూడు సెలబ్రేషన్స్ నిర్వాహకులకు కలిసి వచ్చాయి. దీంతో సదరు దుకాణాల నిర్వాహకులు నూతనోత్తేజంలో మునిగిపోయారు. నేడు తెరిచే మద్యం దుకాణాల ప్రారంభోత్సవలో మునిగిపోయారు. నూతన మద్యం దుకాణాలకు గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే విక్రయాలకు అనుమతి ఉంది. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలు కలిపి మొత్తం 59మద్యం దుకాలుండగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు 34 మద్యం దుకాణాలు ఉన్నాయి. కాగా 34 దుకాణాలను మద్యం దుకాణాల నిర్వాహకులు

2లో..




2లో..

# నకిలీ కేసులు నహీం చెల్తా..

- రెండేళ్లలో మూడు పదుల్లో కేసులు..
- అధికార దుర్వినియోగంతో కొన్నీ..
- అధికార వత్తిళ్లతో మరి కొన్నీ..
- విచారణలో కొట్టివేసిన అధికారులు న్యాయస్థానం

**వరంగల్ క్రై, ప్రభాతవార్త**

వరంగల్ డివిజన్ పరిధిలో గడిచిన రెండేళ్లలో సుమారు మూడు పదులకు నిరాధరమైన కేసులు నమోదు అయ్యాయంటే అతిషయోక్తి కాదు. రాజకీయ వాణిజ్య వ్యాపార ఉద్యోగులపై కేసులు నమోదు అయ్యాయి అనడంలో సందేహం లేదు. ఈ మధ్య కాలంలో విచారణ చేసి ఫాల్స్ కేసులని కొట్టివేసిన కేసులే సుమారు ముప్పైకి పైగా ఉన్నాయంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు కొన్ని ఇతర కారణాల దుర్వినియోగంతో పెట్టిన కేసులు మరికొన్ని ఉన్నాయి. ఇలా కేసులు నమోదు అయిన వాటిలో ఇరవై నాలుగు గంటల్లో కేసులు నమోదైనవి లేకపోలేదు. వరంగల్ డివిజన్ పరిధిలో

## అన్న త్రీ స్టార్..

# తమ్ముడు వసూళ్ల స్టార్

### అన్నకు తలనొప్పిగా మారుతున్న సోదరుడు

### తమ్ముని వేషాలతో బేజార్ అవుతున్న అన్న

**వరంగల్ క్రైం నవంబర్ 30 ప్రభాతవార్త**

అన్న పోలీసు శాఖలో మచ్చ లేని అధికారిగా ఏ స్టేషన్ లో పని చేసినా తన విధులకి వంద శాతం న్యాయం చేసే అధికారిగా పేరు సంపాదించుకున్నాడు. ఆయన పేరు చెప్పుకొని తమ్ముడు చేసే దందాలపై మండల వాసులు



2లో..

## నూతన మద్యం దుకాణాలకు కలిసొచ్చిన స్థానిక సమరం

**(మొదటి పేజీ తరువాయి..)**

నేడు ప్రారంభించనున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి అనేక వర్గాలకు చెందిన మంది మద్యం వ్యాపారాల్లో కాలుమోపనున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు బినామీలుగా, యువతతో పాటు ఇలా చాలా వర్గాలకు చెందిన మంది మద్యం వ్యాపారంలో ముందుకు సాగనున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించవాలని ఎక్సైజ్ శాఖ చెబుతున్న మరోవైపు మాత్రం వారు ఇవి కామన్‌నే అనేవిధంగా చూస్తున్నారు. ఇట్టి మద్యం దుకాణాలు వరుసగా మూడు నెలల పాటు భారీ అమ్మకాలతో కళకళలాడే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తుంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సమరంతో మద్యం దుకాణాలు కిక్కిరిసిపోతున్నాయి. మరో వైపున బెల్ట్ దుకాణాలు సైతం మద్యం ప్రియులతో బిజీబిజీగా దర్శనమిస్తున్నాయి. ఏ దుకాణాన్ని చూసిన పంచాయతీ ఎన్నికలపైనే చర్చ సాగుతుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మద్యం సిట్టింగ్‌లతో అభ్యర్థులు ఇప్పటికే సిద్ధం అయ్యారు. ఓటర్లు కోరిన బ్రాండ్‌లను తెప్పించి వారిని మరోవైపు వెళ్లకుండా మద్యం జోష్‌లో తూగిపిస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతంలో మద్యం వినియోగం పెరిగే అవకాశం లేకపోలేదు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తరువాత డిసెంబర్ చివరి వారంలో 31వ తేదీ వేడుకలు, జనవరి మొదటి వారం వరకు సెలబ్రేషన్స్ జోరుగా సాగనున్నాయి. గత సంవత్సరాల్లో డిసెంబర్ మాసంలో కోట్ల అమ్మకాలు జరిగాయి. సాధారణంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో అబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరుతుంది. 2024 డిసెంబర్‌లో రూ.3,980 కోట్లు, 2023 డిసెంబర్‌లో రూ.4,292కోట్ల అమ్మకాలు రాష్ట్ర వ్యాప్తంగా జరిగాయి. జనవరి రెండో వారం నుంచి సంక్రాంతి సీజన్ ప్రారంభమవుతుండగా అమ్మకాలు మరింత పెరగనున్నాయి. ఈ భారీ అమ్మకాల అంచనాల నేపథ్యంలో మద్యం దుకాణాలకు అధిక మొత్తంలో స్టాక్ అవసరం ఏర్పడింది. ఎక్సైజ్ శాఖ మద్యం కొరత రాకుండా ఉండేందుకు దుకాణాల వారీగా డిమాండ్ అంచనాలు వేసి సరఫరా వ్యవస్థను బలపరుస్తోంది. పౌరుల అవసరానికి అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా మద్యం అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగుతున్నారు. ఏది ఏమైనా కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు సాగిస్తే వారిపై శాఖ పరంగా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

## నకిలీ కేసులు నహీ చెల్తా..

**(మొదటి పేజీ తరువాయి..)**

వెలుగు చూడని వింత కేసులో ఇంకనూ లేకపోలేదు.

**అహంతోనే..**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో గత ప్రభుత్వంలోనూ ప్రస్తుత ప్రభుత్వంలోనూ కార్యకర్తలపై, వ్యాపారులపై అక్రమ కేసులెన్నో వెలుగు చూసాయి. టిఆర్ఎస్ పాలనలో బిజెపి కాంగ్రెస్ ప్రతిపక్షాలపై బలవంతు కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్షాలపై స్వపక్షాలపై కేసులు నమోదు అవుతున్నాయి. పార్టీ ఏదైనా పదవిలో ఎవరున్నా కింది కార్యకర్తలపై వ్యాపారస్తులపై అహంతోనే కేసులు నమోదు కావడం సర్వసాధారణంగా మారుతుంది. కేసులు బానేయించబడిన వ్యక్తులు రాజకీయాల్లో వ్యాపారంగాను ఏ పార్టీ అధికారంలోకి ఉంటే అదే పార్టీ గొడుగు మోయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ కారణంగా పార్టీలను నమ్ముకున్న అసలు సిసలైన కార్యకర్తలు అట్టడుగుకు నెట్టివేయ పడుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీ నిజాయితీ కార్యకర్తలు అదే పార్టీలో ప్రతిపక్షాలుగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**ఇలా అయితే కష్టమే..**

గత పది ఏళ్లుగా పరిశీలిస్తే పార్టీ ఏదైనా స్వపక్ష ప్రతిపక్ష కార్పోరేటర్ ల పై కార్యకర్తలపై అక్రమ కేసులు ఎన్నో ఉన్నాయని పార్టీల కార్యకర్తలు, నాయకులు ఆరోపిస్తున్నారు. అక్రమ కేసుల కారణంగా నేతల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. అక్రమ కేసుల్లో పోలీస్ డిపార్ట్మెంట్ సంబంధించిన ఉద్యోగులు సైతం ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు అక్రమ కేసులుగా కొట్టివేయబడిన సుమారు ఓ ఇరువైకి పైనే ఉన్నట్టుగా పోలీస్ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో సీనియర్ కార్పోరేటర్ పై పెట్టిన కేసు, పోలీస్ గన్మెన్ పై పెట్టిన కేసు, ఓ సీనియర్ పార్టీ కార్యకర్తపై పెట్టిన కేసులు కొట్టివేయడం జరిగింది. ఈ సంఘటనలు చూస్తే నగరంలో అక్రమ కేసులు ప్రచారం వాస్తవంగానే కనిపిస్తుందని పార్టీ సీనియర్లు సామాజికవేత్తలు ఒప్పుకుంటున్నారు.

## అన్న త్రీ స్టార్.. తమ్ముడు వసూళ్ల స్టార్

**(మొదటి పేజీ తరువాయి..)**

చీదరించుకుంటున్నారు. ఆయన చెప్పింది చేయకుంటే అడిగినంత ఇవ్వకుంటే పట్టిస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అతని పేరు వింటే స్థానిక అధికారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన సీఐ స్థాయి పోలీస్ అధికారి మరో జిల్లాలో పనిచేస్తున్నాడు. అదే మండలంలో నివాసముంటున్న ఆ పోలీస్ అధికారి తమ్ముడు నిత్యం ఏదో విషయంలో తలదూర్చుతూ అన్నకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నాడు. మట్టి వ్యాపారం చేసుకునే వారి వద్దకు వెళ్లి నేను చెప్పిన రేటుకే మట్టి పోయాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఏ పార్టీ నుండి ఎంత తీసుకున్నా నాకు ఎదురు మాట్లాడవద్దని సదరు వ్యక్తులను భయభ్రాంతులకి గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడు. కాసులు ఇవ్వకుంటే అధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయించడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు డబ్బులు ఇస్తే ఎవరూ అక్కడికి రారని, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు తవ్వుకోవచ్చని హామీ ఇస్తుంటాడని భాధితులు చెబుతున్నారు. ఇటీవల ఓ ట్రాక్టర్లో కర్రను తరలిస్తుండగా పోలీసులకు సమాచారం ఇవ్వగా అది మా పరిధిలోకి రాదని, ఫారెస్టు అధికారులకు చెప్పాలని సలహా ఇచ్చినట్లు సమాచారం. చివరి ట్రాక్టర్ యజమానికి కాళ్ల బేరానికి వచ్చి పోలీస్ తమ్ముడికి కొంత ముట్టజెప్పి అక్కడి నుంచి వెళ్లాడు. ఎక్కడికి వెళ్లినా మా అన్న సీఐ అంటూ పరిచయం చేసుకుంటూ అతని ప్రణాళికను మొదలు పెడుతుంటాడు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఏ పంచాయితీ అయినా తన వద్దకు వస్తే పరిష్కారం దొరుకుతుందని స్టేషన్ కు వెళ్లే అవసరం లేదని చెప్పుకొని తిరుగుతుంటాడు. ఇదే విషయం పై స్థానిక అధికారులు కు సైతం తలనొప్పిగా మారిందని తెలుస్తోంది.కొందరు కింది స్థాయి అధికారులు ఇతని తో మేము పడలేక పోతున్నామని పలువురి ముందు వాపోయాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తమ్ముడి అగడాల ను అరికట్టి మండల ప్రజలకి విముక్తి కల్పించి అతని పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నామినేషన్ల స్క్రూటీని పారదర్శకంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద దేవి**

**వరంగల్ సిటీ నవంబర్ 30 ప్రభాతవార్త**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ల స్క్రూటీని పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి, నల్లబెల్లి, ల్యాబర్తి గ్రామాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అధికారులు నిర్వహిస్తున్న స్క్రూటీని కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అనంతరం వర్ధన్నపేట



మండలం కొత్తపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి రోడ్డుపై ఆరబెట్టి ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, వర్షాలు కురిసే అవకాశం ఉన్న ఉన్న దృష్ట్యా తార్పాలిన్ పై ధాన్యం ఆరబెట్టడంతోపాటు ధాన్యం తడవకుండా తార్పాలిన్ కప్పాలన్నారు. నిర్వాహకులు, రైతుల కోరిక మేరకు ఈ కేంద్రానికి అదనంగా ప్యాడి క్లీనర్ కేటాయించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, తాసిల్దార్ విజయ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఎన్నికల వేళ "ఏకగ్రీవం మాట"..

**ఏకతాటిపై నిలిచేందుకు ముమ్మర కసరత్తు..**

**చిన్న గ్రామాల్లోనూ పోటీ కోసమే పట్టు..**

**కొలిక్కిరాని నేతల సమావేశాలు, సమాలోచనలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 30**



గ్రామ పంచాయతీయలకు ఎప్పుడో రెండేళ్ల క్రితం జరగాల్సిన ఎన్నికలు.. జనం ఇన్నేళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నారు.. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో పాల కమండలి లేక పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. ప్రత్యేక అధికారుల పాలన ఇంతకాలం నుంచి కొనసాగుతోంది. పల్లెల్లో కనీసం చెత్తాచెదారం తీయకపోగా, రాత్రివేళ వీధి దీపాలు వెలిగిన పాపాన కూడా పోలేదు. ఎట్టకేలకు గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో పల్లె జనంలో కొంత ఉత్సాహం కనిపించింది. మూడు విడతలుగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా మూడవ విడత డిసెంబర్ 17న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో పోలింగ్ జరగనుంది. దీంతో మారుమూల పల్లెల్లో సైతం పంచాయితీల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. నిన్నటి దాకా స్తబ్దుగా ఉన్న రాజకీయ పార్టీలు సైతం పల్లెలపై పట్టు కోసం కసరత్తు ముమ్మరం చేశాయి. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పల్లెల్లో తమకు బలమున్నచోట సిపిఎం, సిపిఐ, బిజెపి, ఎంఎల్ పార్టీలు సైతం తమ సత్తా చాటేందుకు రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నాయి. ఇదిలా ఉండగా గత రెండు రోజులుగా గ్రామాల్లో ఎక్కడ చూసినా ఏకగ్రీవం మాట వినిపిస్తోంది. సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు చిన్న గ్రామ పంచాయతీల్లో సైతం దాదాపు పది లక్షల వరకు ఖర్చు చేయాల్సిన వస్తుండడంతో ఏకగ్రీవం మాటకు విలువ పెరుగుతోంది. ఇందుకోసం ఆయా గ్రామాల్లో నాయకులతో పాటు గ్రామ పెద్దలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న వ్యక్తులతో అందరూ కలిసి సమావేశాలు, సంప్రదింపులు చేస్తున్నారు. అంతా ఒకే మాట మీద ఉండి ఏకగ్రీవం ద్వారా వృధా ఖర్చు లేకుండా గ్రామ అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకుందాం అంటూ నిర్వహిస్తున్న సమావేశాలు కొలిక్కి రావడం లేదు. తక్కువ జనాభా, తక్కువ ఓటర్లు ఉన్న చిన్న గ్రామాల్లో సైతం ఆశావహులు సర్పంచ్ పదవుల కోసం పోటీ చేసేందుకే పట్టు పడుతున్నారు. చింతలతండా, సాయిరాం తండా, నల్లబండబోడు, బోజ్యాతండా, గురవాగుతండా, వినోబానగర్, గుండెపుడి, వెంగన్నపాలెం పలు గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవం కోసం నాయకులు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. కానీ సర్పంచ్ పదవిపై ఆసక్తి ఉన్న వ్యక్తులు అన్ని గ్రామాల్లో పోటీ చేయాలనే నిర్ణయించుకోవడం ఆసక్తికరంగా మారుతుంది. ఇదిలా ఉండగా పాపకొల్లు, బేతాళపాడు, పడమట నరసాపురం, కాకర్ల ఎక్కువ ఓటర్లు ఉన్న గ్రామ పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతుండటం ఆ పార్టీకి తలనొప్పిగా మారే పరిస్థితి ఏర్పడింది. నామినేషన్ల దాఖలు సమయం నాటికి గ్రామపంచాయతీ ఎన్నికలు పల్లె రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించే అవకాశం కనిపిస్తుంది.

## రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఉభయ జిల్లాల జట్టు సిద్ధం

**రుద్రంపూర్లో జట్టు ఎంపికలు...**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:**

డిసెంబర్ 8, 9 తేదీ లలో ఆదిలాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు జిల్లా జట్టును ఎంపికలను రుద్రంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ లో ఎంపికలు నిర్వహించారు. ఈ వివరాలను ఉభయ జిల్లాల స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి హనుమంత రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రూప్ 1 లో సాయి శ్రీ వత్సవ్, ఆశిష్ వోల్సన్, చైతన్య, గ్రూప్ 2లో భగవత్,శశిరామ్, అధ్యాన్ సాయి తేజా, గ్రూప్ 3 లో మోక్ష, ప్రతీక్ సింగ్, భవిష్, శ్రీధవ్, వెంకట రేశ్వంత్, గర్ల్స్ గ్రూప్ 3 లో దీదీప్య సాయి, యూన్నిక లు సెలెక్ట్ అయ్యారు. వీరిని స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీ నరసింహ, ట్రెజరర్ పోస్ నెట్, కోచ్ లు సంధ్యారాణి, శ్యామ్యూల్ సామంత్, కమిటీ మెంబర్ రాంబాబు, నరహరి రాజు అభినందించారు.

## బయ్యారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత

బయ్యారం,నవంబర్30,ప్రభాతవార్త:



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయడమే గాక అవి పరిష్కారం కాని సమయంలో తామే స్వయంగా రంగంలోకి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చిన బయ్యారం ప్రెస్‌క్లబ్ సభ్యులు ప్రజల మన్ననలు పొందారు. వివరాల్లోకి వెళితే బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి ఆంధ్రాబ్యాంకు వెళ్లే ప్రధాన రహదారిలో వన్నం రామారావు ఇంటీ సమీపంలో రోడ్డుపై గుంతలు పడి బురదమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు మట్టిపోసి చదునుచేయకపోవడంతో బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేసి రోడ్డుపై గుంతలను పూడ్చారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నాయిని ఇంద్రారెడ్డి, కపిల్, సంపత్‌యాదవ్, బిజ్జ కనకయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకిష్టాపురంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమిపూజ

గార్ల,నవంబర్30,ప్రభాతవార్త:



గార్ల మండల పరిధిలోని చిన్నకిష్టాపురం గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. భారత రాజ్యాంగం నేడు కల్పించబడిన హక్కులే ప్రతి పౌరునికి రక్షణ అని నేటి యువత అంబేద్కర్ బాటలో నడువాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మంగిలాల్, అశోక్, బిక్యా, సరిత, హరికిషన్, శంకర్, అశోక్, బిక్యా, మాన్‌సింగ్, బలరాం, పుల్‌సింగ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా నామినేషన్ వేసిన పార్వతిహతిరాం

గార్ల,నవంబర్30,ప్రభాతవార్త:

గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బానోత్ పార్వతిహతిరాం ఆదివారం సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనుగౌడ్, కృష్ణాగౌడ్, యాకుబ్‌పాషా, రాము, రవి, కట్టెబోయిన శ్రీనివాస్, లెనిన్, పిచ్చయ్య, మైసయ్య, సాయికుమార్, సంతోష్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పల్లా కోటి మరణం తీరని లోటు

గార్ల,నవంబర్30,ప్రభాతవార్త:




సీపిఐ సీనియర్ నాయకులు మాజీ పట్టణ కార్యదర్శి పల్లా కోటి నేడు మన మధ్య లేకపోవడం సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. పల్లా కోటి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీకార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ఉద్యమంలో పల్లా కోటి పోరాట పటిమ మరువలేనిదని అనేక ప్రజా ఉద్యమంలో ముందు నడిచారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న, భీముడు, లోకేష్, వెంకటేష్, సురభి వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుదని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం యదావిధిగా కొనసాగుతుందన్నారు. ప్రజలు, ధరఖాస్తుదారులు సహకరించాలని తెలిపారు.

## ముగిసిన మొదటి విడుత నామినేషన్‌ల ప్రక్రియ

మహబూబాబాద్ టౌన్,నవంబర్30,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడుతల్లో జరుగనున్న నేపథ్యంలో మొదటి విడుత మహబూబాబాద్ మండల వ్యాప్తంగా నామినేషన్‌ల ప్రక్రియ ముగిసింది. మహబూబాబాద్ మండల వ్యాప్తంగా 310మంది అభ్యర్థులు సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేయగా 844మంది వార్డు సభ్యులు నామినేషన్‌లు దాఖలు చేశారు.

## మొదటి రోజు రెండు నామినేషన్‌ల దాఖలు

చిన్నగూడూరు,నవంబర్30,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో విడత నామినేషన్‌ల స్వీకరణ ప్రారంభమైనట్లు ఎంపిడివో సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులు 21సంవత్సరాలు నిండి ఉండాలని, ఓటర్ లిస్ట్‌లో నమోదు అయి ఉండాలని, ఎస్సి, ఎస్టి,బిసి అభ్యర్థులు కుల దృవీకరణ పత్రాలు జతపరువాలని, అధికారులు సూచించిన అన్ని పత్రాలను నామినేషన్‌కు జత చేయాలని, ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే మండల అధికారులను, హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. చిన్నగూడూరు మండలంలో 11గ్రామ పంచాయతీలు, 252వార్డు సభ్యుల స్థానాలకు గాను మొదటి రోజు చిన్నగూడూరు మేజర్ గ్రామపంచాయతీ స్థానానికి ఒకటి, విస్సంపల్లి గ్రామపంచాయతీలో వార్డు స్థానానికి ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ దీపిక,తహాశీల్దార్ నాగరాజు

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 30



మండలంలో కొత్తపేట, బయ్యారం గ్రామ పంచాయతీలలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఎన్నికలలో భాగంగా నామినేషన్ స్వీకరణ సందర్భంగా మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మండల ఎంపిడిఓ దీపిక,తహాశీల్దార్ నాగరాజు,ఎస్ఐ తిరుపతితో కలిసి ఎంపీడీవో ఆఫీస్ లో నామినేషన్ ప్రక్రియను ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సజావుగా చేపట్టాలని అధికారులకు సూచించారు.వారి వెంట ఆర్ఐ సందీప్,పంచాయతీ సెక్రటరీలు ఎండి. అలీ,శ్రీధర్ ఇతర సిబ్బంది ఉన్నారు.మొదటిరోజు మండలంలో నామినేషన్ల స్వీకరణ. బయ్యారం పంచాయతీ నుండి సర్పంచ్ ఒకటి, 1,4,13 వార్డులకు ఒక్కొక్క నామినేషన్,గౌరారం పంచాయతీ నుండి నాలుగవ వార్డుకు ఒక నామినేషన్,ఇర్సులాపురం పంచాయతీ పరిధిలో 6,10 వార్డులకు ఒక్కొక్క నామినేషన్, జగ్గత్రావుపేట పంచాయతీ పరిధిలో వార్డులు 1,4 లకు ఒక్కొక్క నామినేషన్, సర్పంచ్ కి రెండు నామినేషన్లు, కొత్తపేట పంచాయతీలో1వ, వార్డుకు ఒక నామినేషన్, రామచంద్రపురం లో 4 వార్డుకు ఒక నామినేషన్, మిరియాల పెంట పంచాయతీ పరిధిలో 8 వార్డులకు ఒక్కొక్క నామినేషన్, సర్పంచ్ కు ఒక నామినేషన్, బాలాజీ పేట సర్పంచ్ కి ఒక నామినేషన్ వెంకట్రాంపురం పంచాయతీ, సర్పంచ్ కి ఒకటి, ఐదో వార్డ్ కి, ఒక నామినేషన్ సింగారం పంచాయతీకి సర్పంచ్ కి నాలుగు వార్డు మెంబర్లు 1,2,3,4,5,6,8 కి ఏడు నామినేషన్లు, 29 జీపిలలో పది సర్పంచులకు,252 వార్డులకు 26 నామినేషన్లు సంబంధిత ఆర్ఓ లు నామినేషన్ స్వీకరించినట్లు ఎంపీడీవో దీపిక తెలిపారు.

## బయ్యారం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### కలసికట్టుగా పనిచేయండి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 30.



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో బయ్యారం మండల సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అధ్యక్షతన కమ్మ ఫంక్షన్ హాలులో ఆదివారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ నాయకులు పాత కొత్త తేడా లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కలిసికట్టుగా పని చేసి అన్ని సర్పంచ్ స్థానాలను గెలిపించుకొని క్లీన్ స్వీప్ చేయాలని,పంచాయతీ ప్రతినిధులుగా ఎన్నికై మీ ప్రాంత అభివృద్ధి కోసం పనులు చేయించుకోవాలని సూచించారు.పంచాయతీ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఉంటేనే మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారిలో బయ్యారం మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత,కృష్ణ దంపతులు, మండలంలోని నారాయణపురం పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం గ్రామం నుండి 50 కుటుంబాలు బానోతు స్వామి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం నాయకులు వినయ్ ఉషారాణి దంపతులు,గురిమెల్ల గ్రామం నుండి మాజీ సర్పంచ్ వజ్జా సమ్మయ్య తదితరులు పార్టీ కండువా కప్పుకున్నా వారిలో ఉన్నారు. తిరుమల ప్రభాకర్ రెడ్డి, తిరుమల చంద్ర రెడ్డి,వెంకటపతి,వీరారెడ్డి శ్రీనివాసరెడ్డి,ఆగి రెడ్డి, నాగరాజు, పగడాల శ్రీనివాస్,చెరుకుపల్లి నర్సయ్య,వీరన్న,తదితరులు పాల్గొన్నారు.




# టిసిసి డ్రాయింగ్, టైలరింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

**-టిసిసి డ్రాయింగ్ పరీక్షల ఆర్ట్ ఇన్‌స్ట్రక్టర్ ఆడెపు రజనీకాంత్**

కాటారం, నవంబర్ 30, ప్రభాతవార్త

టెక్నికల్ బోర్డు తెలంగాణ వారు నిర్వహించే టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్ మరియు టైలరింగ్ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు చివరి తేదీ ఈనెల 5 వరకు ఉంటుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిసిసి డ్రాయింగ్ పరీక్షల ఆర్ట్ ఇన్‌స్ట్రక్టర్ ఆడెపు రజనీకాంత్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 50 రూపాయల అపరాధ రుసుముతో ఈనెల 12వరకు, 75 రూపాయల అపరాధ రుసుముతో 19 వరకు ఉందని పేర్కొన్నారు. ఏడవ తరగతి ఆ పైన ఉత్తీర్ణత కలిగిన వారు అప్లికేషన్లు సంబంధిత జిల్లా డిఇఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లోయర్ గ్రేడ్‌కు 100రూపాయలు, హయ్యర్ గ్రేడ్‌కు 150 రూపాయలు చలానా రుసుము ఎస్బిఐ బ్యాంకులో చెల్లించి తర్వాత ఆన్లైన్ సైట్ వెబ్సైట్‌లో అప్లై చేసి అప్లికేషన్ ఫారంతో పాటు నాలుగు పాస్పోర్ట్ సైజు ఫొటోస్, ఆధార్ కార్డు, కులము, నివాసము, విద్యార్హత పత్రాలను ఒక సెట్టు జతపరిచి సంబంధిత డిఇఓ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ కోర్సు పరీక్షలు జనవరి 2026 సంవత్సరంలో నిర్వహించబ



డుతాయని, ఈ కోర్సు హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణులు అయినవారు వేసవిలో నిర్వహించే 42 రోజుల టిసిసి శిక్షణకు హాజరు కావలసి ఉంటుందన్నారు. ఈ కోర్సు ఉత్తీర్ణత పొందిన వారు గురుకులంలో, డీఎస్సీ లో నిర్వహించే చిత్రకళ ఉపాధ్యాయ, క్రాఫ్ట్ ఉపాధ్యాయ పోస్టులకు అర్హత పొందుతారన్నారు. అర్హత కలిగిన ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరూ, ఆశావాహులందరూ దీనికి అప్లై చేసుకోవడానికి అర్హులని తెలిపారు.

## జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీల అద్భుత ప్రతిభ

**-రాష్ట్ర స్థాయి 'విద్యార్థి విజ్ఞాన్ మంథన్' పరీక్షకు ఎంపిక**

**-విద్యార్థినీలను అభినందించిన ఉపాధ్యాయ బృందం**

మహాదేవపూర్, నవంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వివిఎం) పరీక్షకు మహాదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన 6వ తరగతి చదువుచున్న వెలగందుల తరుణి, 8వ తరగతి చదువుచున్న వెలగందుల తణ్మయి అనే ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వివిఎం పరీక్షకు ఎంపికై వచ్చే నెలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వివిఎం కో-ఆర్డినేటర్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మడక మధు తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం సరిత, సుధారాణి, సరితాదేవి, ఒలిపాషా, శ్రీనివాస్, రజిత, లీలారాణి, సమ్మయ్య, వీరేశం, దీపిక, వసుధప్రియా, ప్రసూనా, సాహెదా బేగం, పూర్ణిమ, అజ్మాత్ పాషా, ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

## రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి


**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు**

**-దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీనుబాబు దంపతులు...**

కాటారం, నవంబర్ 30, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో దత్త నవరాత్రుల సందర్భంగా ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అరుణ హోమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం వేద పండితులు శ్రీనుబాబుకి ఆశీర్వచనం అందించారు. శ్రీ మంత్రకూట సీతారామ గౌతమేశ్వర వేద పాఠశాల విద్యార్థి బృందాన్ని సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేటి జిల్లా ప్రజావాణి రద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జిల్లా యంత్రాంగం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నిమగ్నమై ఉన్న నేపథ్యంలో నేడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం తెలిపారు. కావున ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రావొద్దని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు మోడల్ కోడ్ అమలులో ఉన్నందున అప్పటి వరకు ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

## తొలిరోజు మూడు సర్పంచ్‌కి నామినేషన్ దాఖలు

**ఒకే ఒక వార్డుకు నామినేషన్ దాఖలు**

భూపాలపల్లి టౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త:

రెండో విడతలో భాగంగా భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు మండల వ్యాప్తంగా 26 సర్పంచ్ స్థానాలు ఉండగా తొలి రోజు ఆదివారం కేవలం మూడు దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే ఈ మండలంలో మొత్తంగా 216 వార్డు స్థానాలు ఉండగా కేవలం ఒకే ఒక్క వార్డుకు నామినేషన్ దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో దరఖాస్తులు తగ్గుముఖం పట్టాయని సోమ మంగళవారాల్లో అత్యధికంగా దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

## ముత్తారం మండలంలో బరిలో నిలిచిన 89 మంది సర్పంచ్ అభ్యర్థులు

**311 మంది వార్డు మెంబర్ అభ్యర్థులు**

ముత్తారం, ప్రభాతవార్త:

మొదటి విడత ఎన్నికల్లో భాగంగా ముత్తారం మండలంలోని 89 మంది సర్పంచ్ అభ్యర్థులు, 311 మంది వార్డు మెంబర్ అభ్యర్థులు బరిలో నిలిచారు. శనివారం అర్ధరాత్రితో నామినేషన్ల స్వీకరణ ముగిసింది. ఆదివారం ఎన్నికల అధికారులు నామినేషన్ల స్క్రూటీని చేపట్టారు. మొత్తం సర్పంచ్ స్థానాలకు 115 నామినేషన్లు, వార్డు స్థానాలకు గాను 314 నామినేషన్లు వచ్చాయి. నామినేషన్ల స్క్రూటీని అనంతరం సర్పంచ్ స్థానాలకు 26, వార్డు మెంబర్ స్థానాలకు 3 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 15 సర్పంచ్ స్థానాలకు 89 మంది, 118 వార్డు మెంబర్ స్థానాలకు 311 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అయితే ఇందులో 20 వార్డు మెంబర్ స్థానాలు ఏకగ్రీవం అయినట్లు ఎంపిడిఓ సురేష్ వివరించారు.



## విద్యారంగానికి ప్రిన్సిపల్ చేసిన సేవలు మరువలేనివి

**గురుకులం నుండి గురువుగారికి వీడ్కోలు**

**పదవి విరమణ పొందిన గిరిజన గురుకుల ప్రిన్సిపల్ రాజేందర్**

**ఘనంగా వీడ్కోలు పలికిన పాఠశాల సిబ్బంది**

కాటారం, నవంబర్ 30, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ ఆదివారం పదవి విరమణ పొందారు. పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్ ను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యారంగానికి ప్రిన్సిపల్ రాజేందర్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. గురుకులం నుండి ఒక గురువుగారు వీడ్కోలు పలుకుతుండడం ఒకరకంగా బాధగా ఉన్న జీవితంలో ఉద్యోగరీత్యా పదవీ విరమణ అనేది సహజమని పలువురు పేర్కొన్నారు. అనంతరం వారి శేష జీవితం సుఖశాంతులతో అన్యోన్యంగా పరిఢవిల్లాలని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మాధవి, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

గోదావరి ఖని, ప్రభాత వార్త:

స్థానిక చౌరస్తాలో ఆదివారం కార్మిక ఉపాధి కల్పన భూగర్భ గనుల శాఖ మాత్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబాసి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సందడి చేశారు. జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా అందించిన కేక్‌ను కట్ చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజల మధ్య సేవాభావంతో పనిచేసే నేతగా వివేక్ వెంకటస్వామి గారి సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించారు. తరువాత జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయకులు బాబర్ సలీం పాషా, గుమ్మడి కుమారస్వామి, పి. మల్లికార్జున్ అతిథులుగా పాల్గొని నేతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ దొర, కలువల సంజీవ్, బాబు, దీపక్, ఎరుకల కిషోర్, కామ విజయ్, జావీద్, శ్యామ్, టీ. మధు, తాని శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెజారిటీ గ్రామాల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

**-ఎమ్మెల్యే దొంతి**

చెన్నారావుపేట,నవంబర్ 30,ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.చెన్నారావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల మండల స్థాయి సమీక్ష సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షానే ఉంటుందన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు.రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పేదవాడికి ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు ప్రజల సొమ్మును దోచుకున్నారు తప్ప పేదలకు చేసింది ఏమీ లేదన్నారు.డిసెంబర్ 5న నర్సంపేటకు ముఖ్యమంత్రి అభి వృద్ధి పనులను శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 5న నర్సంపేటకు వస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.ఇందుకు గ్రామస్థాయి నుండి కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉంది బహిరంగ సభకు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, డాక్టర్ పులి అనిల్ కుమార్,వేముల సాంబయ్య గౌడ్, మండల అధ్యక్షులు సిద్దన రమేష్, మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,మోగిలి వెంకట్ రెడ్డి కేతిడి వీరారెడ్డి, మంద యాకయ్య గౌడ్,నన్నెబొయిన రమేష్ యాదవ్, తప్పేట రమేష్, బండి హరీష్, బండి పద్మ, కంది నారాయణ రెడ్డి, ఈర్యా నాయక్, ఆవుల రాములు,తూటి పావని రమేష్, రమ బాయ్, మైబు సింగ్, రాథోడ్, ధోనీ కమలమ్మ, బొంత శ్రీను, కుండే కుమార స్వామి,మార్కెట్ డైరెక్టర్ లు కోరె కుమారస్వామి,చీర అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## కార్యకర్త కుటుంబానికి కృష్ణ చైతన్య ఆర్థిక సహాయం

చెన్నారావుపేట,నవంబర్30,ప్రభాతవార్త



బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి అండగా నిలించారు.ఇటీవల చె న్నరావుపేట కాలనీకి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త మట్టేవాడ ఇస్మాయిల్ భార్య రజిత అనారోగ్యం బాధపడుతుండగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్యరెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాలనీకి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు సహాయంగా అందించారు.అలాగే బి ఆర్ ఎస్ గ్రామ యూత్ సభ్యుడు బారేపాక నవీన్ తల్లి చిలుకమ్మ అనారోగ్య కారణం వల్ల ఆపరేషన్ కాగా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాదు నర్సింగరావు,నాయకులు పసునూరి యాకోబు,పందిర్ల రాజేందర్, జెంగిలి కిరణ్,జెంగిలి పాణి, ఆకులపల్లి సుదర్శన్, బారేపాక నవీన్, ప్రవీణ్, పులిచెరు కనకరాజ్,మాదాసి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నెక్కొండ,నవంబర్ 30,ప్రభాతవార్త



మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నెక్కొండ మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి,వార్డు సభ్యులు,సర్పంచ్ ఎన్నికల ప్రచారనికి వస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు.కాంట్రాక్టు,కమిషన్ల కోసమే ఎమ్మెల్యే ముఖ్యమంత్రి భజన,రెండేండ్లు నియోజకవర్గ అభివృద్ధినీ గాలికొదిలేసి సర్పంచ్ ఎన్నికల కోసం అబివృద్ధి చేస్తానంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారన్నారు.నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీ చేయలేని అసమర్ధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకులు ఎన్నికలను ఎదుర్కోలేక,కోర్టులచుట్టు తిరుగుతూ నెక్కొండ ప్రజల మనోభావాలతో అటా లాడుకుంటున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీనీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, పాక్స్ చైర్మన్ మారం రాము,జలగం సంపత్ రావు, నాయకులు కొమ్ము రమేష్ యాదవు, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,తోట సాంబయ్య, కొనిజెటి బిక్షపతి మాజి సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిరంగంలో రాణించాలి

రఘునాథపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త :



యువత స్వయంఉపాధి రంగాలలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం రఘు నాథపల్లి మండలకేంద్రంలోని ఖిలాషాపూర్ రోడ్డులో లాస్య వాటర్ ప్యూరిఫైడ్ సేల్స్ సర్వీస్ సెంటర్‌ను వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వాటర్ ప్యూరిఫైడ్ షాప్ యజమాని నూనెముంతల యాగ స్వామి గౌడ్ ను వారు అభినందించారు. మాజీ సర్పంచ్‌లు పెండ్లి పెద్ద మల్లారెడ్డి, కొయ్యడ మల్లేష్, బండి యాదగిరి గౌడ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండ మండలంలో మొదటిరోజు నామినేషన్లు

గీసుగొండ నవంబర్ 30 ప్రభాతవార్త.

స్థానిక ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలో మొదటి రోజు 21 గ్రామ పంచాయతీల్లో నామినేషన్లు వేసారు. అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హరిజ్యా తండా ఎస్టీ బోడ హరి, గంగాదేవి పల్లె బిసి గోనె శివాని, మనుగొండ బిసి కుంట స్వామి, అనంతారం బిసి, మంద సృజన్, గీసుగొండ ఎస్సీ పసుల రాజేందర్, కొనాయిమాకుల ఎస్సీ లింగంపల్లి రాజు, మచ్చాపూర్ బిసి వేల్పుల మమత, వార్డు నెంబర్లుగా కొనయమాకుల బిసిలుగా మార్గం వెంకటేశ్వర్లు, సద్దాం హుస్సేన్, మనుగొండ ఎస్సీ తుప్పరి రంజిత్ కుమార్ నామినేషన్లు వేసినట్టు తెలిపారు.

## తాము పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదు

నర్సంపేట,నవంబర్ 30,ప్రభాతవార్త

తాము కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని తమను పార్టీ నుంచి బహిష్కరించడం సరికాదని పట్టణానికి చెందిన మహిళ నాయకురాళ్లు చిలువేరు రజినిభారతి,తక్కళ్లపల్లి ఉమాదేవిలు ఒక ప్రకటనలో తెలిపారు.మమ్ములను పార్టీ నుంచి బహిష్కరించినట్లు పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ సస్పెండ్ చేస్తున్నట్లు నోటీసులు జారీ చేశారని అన్నారు.తాము ఎప్పుడు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని పార్టీని గౌరవిస్తూ పని చేశామన్నారు.శనివారం సంతోషిమాత ఎస్ఎల్ఎఫ్‌పై వచ్చిన ఆరోపణ విచారణ,ప్రస్తుత కార్యవర్గాన్ని తొలగిస్తూ ఆరు నెలలకే కొత్త వర్గాన్ని ఎన్నుకోవడం కోసం సమావేశం ఏర్పాటు చేశామని తెలవడంతో అక్కడికిపోయామన్నారు. రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా కమిటీ ఎన్నుకోవాలని కోరామన్నారు. మేము భూకబ్జాలు సెటిల్‌మెంట్లు,ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నామా?లేక కొత్త ఇండ్లు కట్టుకుంటే డబ్బులు వసూలు చేస్తున్నామా?అని ప్రశ్నించారు.మా ఇరువురిపై అసత్యపూరిత అరోపణలు చేస్తూ సస్పెండ్ చేయడం సరికాదన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

బచ్చన్నపేట, నవంబరు 30 ప్రభాతవార్త :

ప్రతీగ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ద్వారా అభివృద్ధి చెందుతాయని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న తెలిపారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2005 భాగంగా డిసెంబర్ 14 నిర్వహించే ఎన్నికలను బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట క్లస్టర్‌లో కట్కూర్ గ్రామసర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున అడ్వకేట్ బల్ల రవీంద్రనాథ్ ని నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతాయఅన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల అందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రతి గ్రామంలో గెలిపించాలని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా సర్పంచిగా గెలిచిన అభ్యర్థి వలన గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని వారు అన్నారు.



# నర్సంపేట వాసీకి కంప్యూటర్ సైన్స్‌లో పిహెచ్‌డి పట్టా

నర్సంపేట,నవంబర్ 30,ప్రభాతవార్త

పట్టణానికి చెందిన బోగా జయరాం అనే విద్యార్థికి చెన్నైలోని టెక్ రంగా రాజన్ డాక్టర్ సగున్తల ఆర్,డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ విశ్వవిద్మాలయం వారు పిహెచ్‌డి పట్టా అందించారు.జయరాం వైర్లెస్ బాడీ ఏరియా నెట్వార్క్‌ను ఉపయోగించి హ్యూమన్ ఆక్టివిటీ రికగ్నిషన్ విధానాల అన్వేషణ అనే అంశం పై పరిశోధన చేశారు.ఆయన గైడ్ డాక్టర్



డాక్టర్ వి.దిలీప్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతం చేశారు.ఈ పరిశోధనలో ఆధునిక సంకేతిక,మానవ శరీర చలనాలను గుర్తించే నూతన ఆల్గోరిథమ్స్,వేర్‌బుల్ సెన్సార్ టెక్నాలజీ వంటి విభాగాల్లో చేసిన లోతైన అధ్యాయనాన్ని విశ్వవిద్యాలయం వారు ఎంతో ప్రశంసించారు.ఇందుకుగాను జయరాంకు పిహెచ్‌డి పట్టా అందజేశారు.ఈ కార్యక్రమానికి జయరాం తల్లిదండ్రులు హాజరయ్యారు.

# మహిళ సమాఖ్యలో వీ. ఏ. వో.ల అవినీతి పరాకా

## మండలంలో ఉన్న772 మహిళ సంఘాలు వి ఈ వోల చేతివాట ఇంత అంతా కాదు?



**గోవిందరావుపేట ప్రభాత వార్త** మండల కేంద్రంలో ఉన్న కనకదుర్గ మహిళా సమాఖ్యల లో వి వో ఏ ల చేతివాటం అంతా ఇంత కాదు!!... వాస్తవాలు పరిశీలిస్తే అబ్బురపోయే దశలో ఉంటాయి. మండల వ్యాప్తంగా 772 మహిళా సంఘాలు 7522 మంది సభ్యులతో నడుస్తున్నాయి. వీటిని 31 మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు ( వి ఓ ఎ) లు ఆపరేట్ చేస్తున్నారు. ఈ వి ఓ ఏ లకు ప్రభుత్వం ప్రతినెల 5000 రూపాయల వేతనం ఇస్తుండగా మరో మూడు వేల రూపాయలు సమాఖ్య నుండి చెల్లిస్తారు. ఇది చాలా అన్నట్టు సంఘాలపై తమ ఆధిపత్యాన్ని, చలయిస్తూ అదనపు ఆదాయం కోసం తాపత్రయపడతారు. వీటిలో ప్రధానంగా చదువు రాని మహిళలను గ్రూపు లీడర్లుగా ఎంపిక చేస్తారు. ప్రతినెల వారు సంతకం మాత్రమే చేస్తారు ఎవరు ఎంత చెల్లిస్తున్నారు ఎవరికి ఎంత లోను తక్కువ చెల్లిస్తున్నారా!!!. ఎక్కువ చెల్లిస్తున్నారా.? అనేది వీరు పట్టించుకోరు. సభ్యులు ఎవరైనా లీడర్లు అడిగితే తనకేమీ తెలియదని వివోఎ ల వద్దే బుక్కులు ఉన్నాయని, సమాధానం ఇస్తారు. పైగా అడిగిన సభ్యులను మేమేమైనా దొంగలమా మాపై నమ్మకం లేదా అంటూ దబాయిస్తారు. సభ్యులు తక్కువ చెల్లించిన వివో ఏ లీడర్లకు చెప్పదు, సభ్యులకు లోన్ అవసరం లేకుంటే వారి పేరు మీద లోను ఎత్తుకొని చెల్లిస్తున్న వివోలు సైతం ఉన్నారు. సంఘం జమ, ఖర్చు పుస్తకాలు వివో ఏ వద్ద ఉంచుకోవచ్చా అలా ఉంచుకోకూడదు, లీడర్ వద్ద ఉండాలి కానీ అన్ని సంఘాలపై తనదే అజమాయిషి అన్నట్టుగా తన వద్ద బుక్కులు ఉంచుకుంటున్నారనీ పలు సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. ఒక వివో ఎ ఏకంగా మినీ బ్యాంకు ని నిర్వహిస్తూ సభ్యులందరి చెల్లింపులను తన ఫోన్ పే కు కొట్టించి ట్రాన్సాక్షన్ నిర్వహించి తర్వాత సంబంధిత బ్యాంకులో జమ చేస్తుంది దీని ద్వారా టర్నోవర్




రాంయితీ పొందుతూ అక్రమంగా సంపాదిస్తోంది. దీనిపై సమాఖ్య ఏపీఎంకు సైతం పలువురు కంప్లైంట్ చేయడం జరిగింది. అయినా నిర్వహణ కొనసాగుతోందని విచారణ జరిపి చర్యలు చేపట్టాలని పలువురు మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. రుణాల అందచేతలో లక్షకు 2000/ అని సభ్యుల నుండి వసూలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని బాధితులు వాపోతున్నారు. ఇంకా తన కుటుంబంలో 70 సంవత్సరాలు ఉన్న మహిళకు అన్ని రకాల రుణాలు తీసుకుంటూ ఇతరులను మాత్రం 60 సంవత్సరాలు దాటితే ఎలాంటి రుణాలు రావని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అంటున్నారు. తన బిడ్డలు విదేశాల్లో ఉన్న వారి పేరు మీద ఫోర్జరీ సంతకాలతో రుణాలు పొందుతూ అక్రమాలకు పాటుపడుతున్నారు. విచారణ జరిపి వీరి పై కూడా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గతంలో చల్వాయి గ్రామానికి చెందిన ఒక వివోఏ పై అభయోగాలు రావడం విచారణలు రుజువు కావడం తొలగించాలని ఆదేశాలు రావడం జరిగిన అప్పటి ఏపిఎం కొంత లాలూచీ పడి తొలగించకుండా కాపాడినట్లు పలువురు తెలుపుతున్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో వివేవోలు సీసీ కెమెరాల ఏర్పాటుకు మరియు దైవ సంబద్ధిత కార్యాలకు, సంస్థకు సంబంధించిన ఉద్యోగుల ట్రాన్స్ఫర్ పదవీ విరమణ సమయంలో బంగారు గొలుసులు కానుకగా ఇస్తూ వాటికి అయ్యే ఖర్చును సంఘాల నుంచి వసూలు చేశారని కూడా అభియోగం ఉంది కాబట్టి సంస్థ ఉన్నతాధికారులు వెంటనే దీనిపై విచారణ జరిపి స్పష్టత ఇవ్వాలని పలువురు మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. ప్రభుత్వం ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తుండగా కొంతమంది వివోఏల చేతివాటంతో సంస్థకు చెడ్డ పేరు వస్తోందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ ఉన్నతాధికారులపై ఉందని వెంటనే స్పందించి విచారణ నిర్వహించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. లక్ష్మి మహిళా పొదుపు సంఘం లో వి ఏ ఓ పాత్రను విచారించాలి. దుంపల్లిగూడెం సామ జయలక్ష్మి మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామంలో వి. ఏ. ఓ. పాత్ర పై ఉన్నతాధికారులు విచారించాలి. తీసుకున్న రుణం విషయంలో ఏ సభ్యురాలు ఎంత కడుతుంది అని అడగకూడదు అంట, ఒకరు తక్కువ ఒకరు ఎక్కువ చెల్లించిన పరవాలేదు అంటున్నారు. ఒక మహిళ రుణం పూర్తికాకుండానే ఆ మహిళను తొలగించి ఆమె స్థానంలో మరో మహిళను చేర్పించారు. ఇది సభ్యులకు చెప్పకుండానే జరిగింది. ప్రశ్నించే హక్కు లేదని అంటున్నారు. లెక్కలకు సంబంధించిన బుక్కులు లీడర్ వద్ద కాకుండా వి ఎ వో ఇంటి వద్ద ఉంచుకుంటున్నారు. సభ్యురాలి 2 లక్షల రుణములో ఒక లక్ష రూపాయలు వి ఏ ఓ వాడుకొని చెల్లిస్తుంది. పావలా వడ్డీలు రుణం తీసుకునీ చెల్లించిన వారికి కాకుండా అందరికీ సమానంగా ఇస్తానని వీఎవో అనడం ఎంతవరకు సమంజసం. సమాఖ్యలో విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త,** దైవచింతన, ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ మండలం కేంద్రం లోని శ్రీ శివాంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించిన మహా మండల పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలన్నాలన్నారు. ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈకార్యక్రమం లో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని బుచ్చాల నాగలక్ష్మివెంకన్నగౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, కొంపెల్లి యాదయ్యగౌడ్, గోశిక అంజన్ కుమార్ స్వామి, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, కానుగు శ్రీను, బొడ్డుపల్లి రమేష్, గంటెకంపు లింగయ్య, తేలు వసంత, ఐతగోని సైదులుగౌడ్ స్వామి, అంతటి రామకృష్ణగౌడ్, యర్కల శశిధర్ గౌడ్, మద్దెల గణేష్, ఐతగోని మల్లిఖార్జున్ గౌడ్, మైనం అంబేద్కర్, పెద్ద ఎత్తున శివ మాలధారణ భక్తులు, అయ్యప్ప మాల ధారణ భక్తులు, హనుమాన్ మాల ధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమం రద్దు చేయడం జరుగు తుందని, గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించడం జరగదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

## ప్రజా సేవలో మేము సైతం.

### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు జ్వాల ట్రస్ట్ బాటలు.

### పాఠశాల విద్యార్థులకు బూట్లు, స్కూల్ బ్యాగులు అందజేత.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు జ్వాల చారిటబుల్ ట్రస్ట్ బాటలు వేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడు తోంది. అణగారిన వర్గా ల పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటైన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలకు పెట్టింది పేరు. ఈ క్రమంలో ములుగు జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ ఏడేడ్ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన బూట్లు స్కూల్ బ్యాగులను బిస్కెట్లు పెన్నులు పెన్సిల్లు ఉచితంగా పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకున్న పాఠశాలలో పంపిణీ చేశారు. జ్వాలా ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం అభినందించారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పడుచూరి మోహన్ చౌదరి ఉదయగిరి సహకారంతో విద్యార్థులకు వస్తువులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ ,తేజస్విని, గౌరవసలహాదారు కోలగట్ల నరేష్ రెడ్డి, నరేష్, ఉపాధ్యాయులు రమేష్, రతన్ కుమార్ పాల్గొన్నారు.

## తొలి రోజు సర్పంచ్ నామినేషన్‌లు 9, వార్డు సభ్యులకు 21,

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** స్థానిక సర్పంచ్ ఎన్నికల నామినేషన్ లు మండల వ్యాప్తంగా సర్పంచ్లకు 9, గాను వార్డు సభ్యులకు 21, నామినేషన్ లు వచ్చినట్లు ఎంపీడీవో మూడు రాజు తెలిపారు. వెంకటాపూర్ క్లస్టర్ లో ఐదు(5) సర్పంచ్ లకు 8 వార్డు సభ్యులకు, పాలంపేట క్లస్టర్ లో ఒకటి సర్పంచ్, పది వార్డు సభ్యులకు, నర్సాపూర్ క్లస్టర్ లో రెండు సర్పంచ్ లకు, కేశవపూర్ క్లస్టర్ లో ఒకటి సర్పంచ్, ఒకటి వార్డు సభ్యులకు, లక్ష్మీదేవి పేట క్లస్టర్ లో రెండు వార్డు సభ్యులకు, నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.



# ఆర్యవైశ్య వెంకటాపురం నూతన మండల కమిటీ ఎన్నిక

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:

ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులను మండల కమిటీ నీ ఎన్నుకున్నారు ముఖ్యఅతిథులు గా ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు ..ములుగు జిల్లా మహాసభ ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి మాడిశెట్టి రాజమోలీ నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడుగా వేల్పూరి లక్ష్మీనారాయణ గారు, ప్రధాన కార్యదర్శి మడుగురి శ్రీనివాస్, కోశాధికారి గా ఎల్లంకి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులుగా బచ్చు రవి చందర్, కార్యదర్శి గా తాటి పెల్లి రాజన్న, మోదాల సంతోష్ ,సహాయ కార్యదర్శి గా ఆనంతుల సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్గా సంక హేమసుందర్, ప్రచార కార్యదర్శిగా సోమా చంద్ర శేఖర్,



ల తో పాటు పలువురీ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మహిళా కమిటీ మహిళ కమిటీని సైతం ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులు గా బచ్చు జోష్ణ, మడుగురి సుమతి, కోశాధికారి గా కోట విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా, నాళ్ళ.రూప, మిట్టపల్లి రేఖ, ప్రచార కార్య దర్శి గా సంక విమల, ఉపాధ్యాయులు గా కలకోట రమాదేవి, వర్కింగ్ ప్రసిడెంట్ వేల్పూరీ నళిని, తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి జిల్లా సభ్యులు బచ్చు పూర్ణ చందర్ వేల్పూర్ శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు సంక శశి కొలిపాక రాజేష్ వేల్పూరి రవి దర్శి వెంకటేష్ దర్శి శ్రీనివాస్ సంక హేమ సుందర్ ఎల్లంకి శ్యామ్ అనంతల సంతోష్ కలకోట సంతోష్ రాజన్న మాదాల సంతోష్ మణుగూరు సత్యం గారు కోట మల్లికార్జున్ వాజేడు మండలం అధ్యక్షులు మిర్యాల రమణయ్య బచ్చు సత్యనారాయణ బచ్చు నాగరాజు మరియు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికలలో ఆదివాసి యువత బరిలో నిలవాలి

### జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి.



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** ఆదివారం నాడు వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీలో ఆదివాసీల సమీక్ష సమావేశం లక్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఆదివాసి యువతే బరిలో నిలవాలని ఆదివాసి యువతకు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. రాజకీయ పార్టీల మాయ మాటలు నమ్మి 70 ఏళ్లుగా ఆదివాసీలు మోసపోతూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు. 1976 సంవత్సరంలో ఓటు బ్యాంకు కోసం లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలా? లేక పోతే గత ప్రభుత్వం (బి ఆర్ ఎస్) పార్టీ ఏకంగా గిరిజనేతరుల 9 కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతామని కెసిఆర్ అసెంబ్లీ తీర్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ కి ఓట్లు వేయాలా? అని ఆయన రాజకీయ పార్టీలను సూటిగా ప్రశ్నించారు.గత ప్రభుత్వం బిఆర్ ఎస్ ఉన్నప్పుడు ఎస్టీ జాబితా లో 9 కులాలను కలుపుతామని తీర్మానం చేసిన తీర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అందుకే రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థులుగా సర్పంచ్ ఎన్నిక లో ఆదివాసి యువత బరిలో నిలవాలని ఆయన అన్నారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగిస్తామని రాజకీయ పార్టీల మేనిఫెస్టో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కొమరం భీం కాలనీ ఆదివాసీల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేదంటే రాజకీయ పార్టీలను బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తాటి రాజేష్, గోపి, మంగయ్య, భీమయ్య,తదితరులు పాల్గొన్నారు

# తన ధర్మం పట్ల హిందువులు బాధ్యతతో మెలగాలి

### ఓయూ పూర్వ తెలుగుశాఖ విభాగాధిపతి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి



**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30** సనాతన ధర్మం పట్ల, హిందువులు బాధ్యతతో మెలగాలని ప్రముఖ సాహితీవేత్త, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ తెలుగు విభాగాదిపతి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భగవద్గీతను ప్రతీ ఒక్కరూ తమ నిజ జీవితంతో అన్వయించుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని చెర్వుగట్టులో ప్రముఖ అధ్యాత్మిక వేత్త రేగట్టే గోపాల్ రెడ్డి శ్రీ గోపాల గీతా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హిందూ మతం కేవలం విశ్వాస మతమే కాదని అది సమాజానికి జ్ఞాన విజ్ఞానాన్ని అందించే సమున్నత సాధనమన్నారు. భగవద్గీతను ప్రతీ వ్యక్తి తమ నిత్యజీవితంలో ఎలా అన్వయించుకోవాలో ఆయన భక్తులకు వివరించారు. హిందూ మతం గొప్పదని పురాణ కాలం నుంచే సమాజానికి ఎన్నో జీవిత సత్యాలకు దికసూచిగా నిలిచిన రామాయణం, భగవద్గీత లాంటి కావ్యాలను ప్రతీ హిందువు తప్పనిసరిగా చదవడమే కాకుండా ఆచరణలో పెట్టాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చాను. ఈ సమ్మేళనంలో సినీగేయ చయిత వెనిగళ్ల రాంబాబు,కవి, రచయిత నలవోలు నర్సింహారెడ్డి, పసునూరి జనాబాయి, రేగట్టె జగదీష్ రెడ్డి దామోదర్రెడ్డి, జీనుకల చంద్రయ్య గంట మల్లేశం, గుంటోజు శ్రీధర్, మీలా కిషోర్ కుమార్, ఆందోజు సర్సింహ్మాచారి, చొల్లేటి శ్రీనివాసాచారి, జక్కల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టి కవి బెల్లి యాదయ్య సాహిత్య మహోత్సవం

### నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30

మట్టికవి, ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య సాహిత్య మహోత్సవం ఆదివారం నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ లో ఘనంగా జరిగింది. కలవస్తే బాగుండును కవితా పుస్తకాన్ని ప్రకృతి కవి జయరాజు ఆవిష్కరించారు. బెల్లి యాదయ్య కవిత్వంపై వచ్చిన విమర్శల సంకలనం శూద్రకవి పుస్తకాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం ఆవిష్కరించారు. డాక్టర్ బెల్లి యాదయ్య సాహిత్యంపై పరిశోధకుడు , హైకోర్టు న్యాయవాది విప్లవ్ కుమార్ చేసిన ఎంఫిల్ గ్రంథం అవుట్ లుక్ ను సినీ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు. ఎంజీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఈ కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. ఉదయం పది గంటల నుంచి రాత్రి ఏడున్నర గంటల దాకా మూడు సెషన్స్ గా కార్యక్రమం జరిగింది. యూనివర్సిటీ తెలుగు ఎంఎ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్, నల్గొండ ప్రాంతాల నుంచి సభికులు హాజరయ్యారు. బహుజన సాహిత్యం గురించి ముఖ్య అతిథులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో.. రచయిత బెల్లి యాదయ్య, కుటుంబ సభ్యులు, బంధువులు, యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందం, అనితా రాణి, తెలంగాణ వాగ్గేయకారుడు చింతల యాదగిరి, ఆచార్యులు కృష్ణ కౌండిన్య, పగడాల నాగేందర్, కవి మునాస వెంకట్, పాల్గొన్నారు.



ఏటూర్‌నాగారం వార్త

# రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :





ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం వద్ద పర్యాటకులతో సందడిగా మారింది. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి విద్యార్థులతో పాటు పర్యాటకులు, భక్తులు, వేలాదిగా తరలివచ్చారు. పూజారులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అద్భుతమైన రామప్ప రమణీయ శిల్పాల గురించి గైడ్ విజయ్ కుమార్ వివరిస్తూ పర్యాటకులను ఆనందింపజేశారు. దేవాలయం శిల్పసంపదను చూసి విద్యార్థులు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. తదనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు. పర్యటకుల సౌకర్యార్థం రామప్ప దేవాలయ సిబ్బందితోపాటు కేంద్ర పురావస్తు శాఖ, పర్యాటక పోలీసులు, భక్తులకు పలు సౌకర్యాలు కల్పించారు.

# నర్సయ్య నివాళులర్పించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

### కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



**మంగపేట నవంబర్ 30, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లే జనార్ధన్ తండ్రి అల్లి నరసయ్య ఆకస్మాత్తుగా మరణించగా అల్లే జనార్ధన్ కుటుంబాన్ని పరామర్శించి నరసయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని లక్ష్మణ్ బాబు భగవంతుని ప్రార్థించారు. జనార్దన్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, ఎండి వాలిబాబా, కోనేరు నాగేష్, తుమ్మ మల్లారెడ్డి, పూజరి శ్రీనివాస్, నుతనకంటి ముకుందం, కోరం నరసీంహులు,యలవర్తి శ్రీనివాసరావు,కోండురి నరేష్ వేలమదాసుల నరేష్ నూతనకంటి చందు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సక్సెస్ ఫుల్ గా వైబ్రేంట్ సీట్ స్కాలర్షిప్ టెస్ట్

**నవంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆదివారం ఉదయం వైబ్రేంట్ కాలేజీలో జరిగిన కోట రాజస్థాన్ వైబ్రేంట్ స్కాలర్షిప్ టెస్ట్ కీ మంచి ఆదరణ రావడం జరిగింది. హనంకొండ ట్రై సిటీ నుండి వచ్చిన పదోవ తరగతి విద్యార్థులు ఈ టెస్ట్ ని రాయడం జరిగింది. ఈ సందర్భంగా వైబ్రేంట్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ స్కూల్స్ నుండి 1479 విద్యార్థులు ఈ టెస్ట్ కీ అప్లై చేసుకోవడం జరిగింది. దీనిలో 868 స్టూడెంట్ ఎగ్జామ్స్ కి అటెండ్ అవడం చాలా సక్సెస్ గా భావిస్తున్నాను అని అన్నారు. ఇందులో మెరిట్ బేసిస్ లో ట్యూషన్ ఫీ లో స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుంది అని



తెలియచేశారు. ఈ టెస్ట్ అటెండ్ ఐన విద్యార్థులకు ఐఐటి జేఈఈ మరియు నీట్ కి సంబందించిన విషయాల పై అవగాహన కలిగించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో అకాడమీ అడ్మిన్ జి. రఘుపతి, అకాడమిక్ హెడ్ రామకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ రామ్, ఏజీఎం లు జి. రాజు, డి. రాజు, ఎం. నారాయణ సింగ్ తో పాటు మార్కెటింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.




## ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంఘం నాయకులు

**నవంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:శనివారం హనుమకొండ ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్ మన్మోహన్ సింగ్ ని పరకాల డిపో బిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకే లతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు వైద్య పరంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లైనా మత్తు పదార్థాలు, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే డిస్పెన్సరీ వచ్చి ట్రీట్మెంట్ తీసుకోవాలని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ను కలిసిన వారిలో ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి ఎం. సాంబయ్య, పరకాల డిపో ప్రెసిడెంట్ కె. దేవేందర్, డిపో సెక్రటరీ కె. ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ ఎం. నరేందర్ లు కలిసిన వారిలో ఉన్నారు.

## ఆర్టీసీ వరంగల్ 2 డిపో టి.ఎం.యు అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. కల్పన, ఎం. రమేష్

**నవంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ మజ్దూర్ యూనియన్ వరంగల్ 2 డిపో అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం. కల్పన, మూడు రమేష్ లు ఎన్నికయ్యారు. ఆదివారం మధ్యాహ్నం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో జరిగిన వరంగల్ 2 డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో రీజినల్ అధ్యక్షుడు ఎస్ కే వై పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని రీజినల్ కార్యదర్శి సి.హెచ్. జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతన కమిటీలో డిపో అధ్యక్ష పదవికి ఎం. కల్పన ఎన్నికైందని, కార్యదర్శి పదవికి మూడు రమేష్ ఎన్నికయ్యారని, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ గా టి. శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా జి. శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ గా శ్రీవాణి, డిపో





కోశాధికారిగా వి. సురేష్ ఎన్నికయ్యారని రీజినల్ కార్యదర్శి జితేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ఎండి గౌస్, రవీందర్ లు హాజరయ్యారని వారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సమావేశం కి వరంగల్ 2 డిపో నుండి 50 మంది కార్మికులు పాల్గొన్నారు అని అన్నారు.

## 2వ వార్డు సభ్యురాలిగా నామినేషన్ వేసిన మల్కిరెడ్డి మమత



**ధర్మసాగర్ నవంబర్ 30 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామం 2 వ వార్డు సభ్యురాలుగా ధర్మసాగర్ గ్రామ మండల కేంద్రానికి చెందిన మల్కి రెడ్డి మమత భర్త రణధీర్ రెడ్డి బిఆర్ఎస్ బలపరిచిన రెండవ వార్డ్ అభ్యర్థిగా గ్రామ బిర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా మల్కి రెడ్డి మమత ప్రభాతవార్తతో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బి ఆర్ ఎస్ చేసిన అభివృద్ధిని చూసి నేను బరిలోకి దిగుతున్నానని 2వ వార్డ్ సభ్యులు నాకు ఓటు వేసి రెండవ వార్డ్ సభ్యురాలుగా గెలిపిస్తారని నమ్మకంతో నామినేషన్ వేశానని ప్రజల ఆశీస్సులతోనే గెలుస్తానని దీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్, లాడ్జ్ కార్మికులకు పని భద్రత కల్పించాలి కనీస వేతనాలు అమలు చేయాలి

**నవంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్న లాడ్జ్, హోటల్ కార్మికులకు కనీస వేతనాల అమలయ్యే విధంగా జిల్లా కార్మిక శాఖ అధికారులు చూడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ లోని సుందరయ్య భవన్ లో శనిగరపు సంపత్ అధ్యక్షతన హోటల్ లాడ్జ్ కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో లాడ్జ్, హోటల్స్, రెస్టారెంట్స్, ధాబా, బేకరీ లలో సుమారు 15 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, సౌకర్యం లేదని కార్మిక చట్టాలను అమలయ్యే విధంగా పర్యవేక్షణ చేసే లేబర్ అధికారులే కరువయ్యారని విమర్శించారు.. ఎనిమిది గంటలు పని చేయాల్సిన కార్మికులతో 12గంటలు పని చేయిస్తున్నారని, ఓవర్ డ్యూటీకి అదనపు వేతనం ఇవ్వడం లేదని వారాంతపు సెలవులు అమలు చేయకుండా 30 రోజుల పనిని హోటల్, లాడ్జి యాజమాన్యాలు చేపిస్తున్నారని దీంతో లాడ్జి, హోటల్, రెస్టారెంట్ కార్మికులు తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు లేబర్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని రమేష్ విమర్శించారు..సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవి మాట్లాడుతూ పనిలో చేరిన కార్మికులకు సర్వీస్ ఫామ్, బోనస్ ఇవ్వడంలేదని అన్నారు. యాజమాన్యాలు పనిగంటలు అమలయ్యే విధంగా చూడాలని మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ వేయడం జరిగింది అని అన్నారు. అధ్యక్షులు గా రాగుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు సంపత్, ఉపాధ్యక్షులుగా గారె కొమురయ్య, బడితపురం రాజు, మధు,సతీష్ సహాయ కార్యదర్శులు జి భాస్కర్,కే రాజు కోశాధికారిగా గొడుగు నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని అన్నారు.

## మండలాల్లో మొదలైన నామినేషన్ల ప్రక్రియా

**హనుమకొండ బ్యూరో.నవంబర్ 30.**

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం మొదలైంది. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. రెండో విడత ఐదు మండలాల్లో మొదటిరోజు సర్పంచ్ స్థానాలకు 51 నామినేషన్లు అభ్యర్థులు వేయగా, వార్డు స్థానాలకు 44 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఆర్ఓ, ఆర్ఓలకు సమర్పించారు. నామినేషన్ల మొదటి రోజైన ఆదివారం ధర్మసాగర్ మండలంలో సర్పంచ్ స్థానాలకు 21 నామినేషన్లు, వార్డు స్థానాలకు 19 నామినేషన్లు రాగా హసన్ పర్తి మండలంలో సర్పంచ్ లకు 8, వార్డులకు 11 నామినేషన్లు, ఐనవోలు మండలంలో సర్పంచులకు 8, వార్డులకు 6 నామినేషన్లు వచ్చాయి. వేలేరు మండలంలో సర్పంచ్ స్థానాలకు 6, వార్డులకు 6 నామినేషన్లు రాగా పరకాల మండలంలో సర్పంచులకు 8, వార్డు స్థానాలకు 2 నామినేషన్లు వచ్చాయి. ఐదు మండలాల్లోని క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయగా అభ్యర్థుల నుండి ఉదయం 10:30 నుండి సాయంత్రం

కాగా రెండో విడత మండలాల్లో ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్, అధికారులు పరిశీలించారు. హసన్ పర్తి మండలంలోని సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. జడ్పీ సీఈవో రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ,ఇతర అధికారులు పరకాల మండలంలోని వెల్లంపల్లి, నాగారం, లక్ష్మీపూర్, కామారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఆయా మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.

## సి.బి.ఎస్.సి నూతన చర్చ్ ప్రారంభించిన కార్పొరేటర్లు

**నవంబర్30(ప్రభాతవార్త)**



కాజీపేట్ మండల్ పశ్చిమ నియోజకవర్గం 62వ డివిజన్లోని సి.బి.ఎస్.సి చర్చ్ నూతన భవనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హనుమకొండ,బిషప్ రూబెన్ మార్క్,చేతుల మీదుగా 62,63 డివిజన్ కార్పొరేటర్లుజక్కుల.రవీందర్,యాదవ్,విజయశ్రీ సయ్యద్ రజాలి,చేతుల మీదుగా నూతన భవనాన్నిప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సి.బి.ఎస్.సి చర్చ్ నిర్వాహకులు పాస్టర్.విక్టర్ పాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిరిల్, లారెన్స్, నరేందర్, చర్చ కమిటీసభ్యులు,సెక్రెటరీ,ట్రెజరర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొమ్మినేని రమాదేవి

**ధర్మసాగర్ నవంబర్ 30 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మినేని రమాదేవి భర్త రగోత్తం రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన ధర్మపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భారతీయ రాష్ట్ర సమితి మద్దతుదారులు నాయకులతో కలిసి ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా బొమ్మినేని రమాదేవి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని చూసి నేను బరిలోకి దిగుతున్నానని గ్రామ ప్రజలు నాకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తారని గ్రామ అభివృద్ధిలో భాగస్తులు అవుతారని నమ్మకంతో నామినేషన్ దాఖలు చేశానని ప్రజల ఆశీస్సులతోనే విజయం సాధ్యమనే దీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడండి

**ఇంజనీరింగ్, శానిటేషన్ నిర్వహణ పై సమీక్షా సమావేశం**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**



వరంగల్ సిటీ నవంబర్ 30 ప్రభాతవార్త

నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని మాట్లాడారు. నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడడంతో పాటు ఏఈలు వారికి కేటాయించిన డివిజన్ లలో ఏర్పడుతున్న లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నగరంలో దెబ్బతిన్న వీధి దీపాల స్థానంలో కొత్తవాటిని ఏర్పరిచి చీకట్లో లేకుండా చూడాలని అన్నారు. శానిటేషన్ నిర్వహణలో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్ లలో ఖచ్చితంగా ప్రతి గడప నుండి తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోకు అందించేలా చూడాలని చెత్త అందివ్వని గృహాలను గుర్తించి అవగాహన కలిగించాలని అన్నారు. సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు డి ఈ లు రాజ్ కుమార్ రంగారావు సతీష్ రవి కిరణ్ సారంగం ఏఈ లు తదితరులు పాల్గొన్నారు




## గీసుగొండ లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్

గీసు గొండ నవంబర్ 30 ప్రభాతవార్త.



గీసుగొండ మండలములోని మంచనగిరి గ్రామానికి చెందిన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కార్యకర్త "ఇల్లందుల గౌతమిబాబు " బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు" బూర్గుల యుగేందర్ "గారి ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది.గౌతమి కి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి సగౌరవంగ పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ లీలిత" దీళి. పగడాల కాళీ ప్రసాద్ రావు "గారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పసునూటి అనిల్ బొల్లం సుమన్ పక్కిడే నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడి వర్ధంతి

భీమదేవరపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త:



పీవీ స్వగ్రామంలో సిపిఐ నాయకుడి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున పీవీ స్వగ్రామ వంగరలో సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో సిపిఐ నాయకుడు మంచాలరవి ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే సిపిఐజాతీయ కౌన్సిల్ మెంబర్ చాడ వెంకటరెడ్డి ఈ సందర్భంగా ఎవరో మాట్లాడుతూ మంచాల తిరుపతి విద్యార్థి దశ లోనే సిపిఐ పార్టీలో కీలక నేతగా ఉండి అంచలంచెలుగా ఎదిగి జిల్లా స్థాయి పదవులను నిర్వహించి ప్రజలకు అనేక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేసే వారిని కొనియాడారు. మంచాల తిరుపతి కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల సిపిఐ నాయకురాలు మంచాల రమాదేవి, రాష్ట్ర సమితిమెంబర్ ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి, రమేష్, రాళ్ల తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్‌ను సందర్శించిన ఎంపీడీవో

పర్వతగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త



అన్నారం షరీఫ్ క్లస్టర్ లో నామినేషన్ పరిశీలన జరుగుతుండగా ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ క్లస్టర్ నీ సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిలు వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు,వార్డ్ మెంబర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## స్క్రూటీనీని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

పర్వతగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం నిర్వహించిన స్క్రుటీని కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ బాల మాయాదేవి వడ్లకొండ క్లస్టర్‌లో స్క్రూటీని కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మండలంలోని ఆరు క్లస్టర్లలో నామినేషన్ స్క్రూటీని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్,తహసిల్దార్ వెంకటస్వామి,ఎంపీ ఓ శేషు సంబంధిత ఆర్‌వోలు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్న త్రీ స్టార్.. తమ్ముడు వసూళ్ల స్టార్

**అన్నకు తలనొప్పిగా మారుతున్న సోదరుడు**

**తమ్ముని వేషాలతో బేజార్ అవుతున్న అన్న**

వరంగల్ క్రైం నవంబర్ 30 ప్రభాతవార్త

అన్న పోలీసు శాఖలో మచ్చ లేని అధికారిగా ఏ స్టేషన్ లో పని చేసినా తన విధులకి వంద శాతం న్యాయం చేసే అధికారిగా పేరు సంపాదించుకున్నాడు. ఆయన పేరు చెప్పుకొని తమ్ముడు చేసే దందాలపై మండల వాసులు చీదరించుకుంటున్నారు. ఆయన చెప్పింది చేయకుంటే అడిగినంత ఇవ్వకుంటే పట్టిస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అతని పేరు వింటే స్థానిక అధికారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన సీఐ స్థాయి పోలీస్ అధికారి మరో జిల్లాలో పనిచేస్తున్నాడు. అదే మండలంలో నివాసముంటున్న ఆ పోలీస్ అధికారి తమ్ముడు నిత్యం ఏదో విషయంలో తలదూర్చుతూ అన్నకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నాడు. మట్టి వ్యాపారం చేసుకునే వారి వద్దకు వెళ్లి నేను చెప్పిన రేటుకే మట్టి పోయాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఏ పార్టీ నుండి ఎంత తీసుకున్నా నాకు ఎదురు మాట్లాడవద్దని సదరు వ్యక్తులను భయభ్రాంతులకి గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడు. కాసులు ఇవ్వకుంటే అధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయించడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు డబ్బులు ఇస్తే ఎవరూ అక్కడికి రారని, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు తవ్వుకోవచ్చని హామీ ఇస్తుంటాడని భాధితులు చెబుతున్నారు. ఇటీవల ఓ ట్రాక్టర్లో కర్రను తరలిస్తుండగా పోలీసులకు సమాచారం ఇవ్వగా అది మా పరిధిలోకి రాదని, పారెస్టు అధికారులకు చెప్పాలని సలహా ఇచిన్నట్లు సమాచారం. చివరి ట్రాక్టర్ యజమానికి కాళ్ల బేరానికి వచ్చి పోలీస్ తమ్ముడికి కొంత ముట్టజెప్పి అక్కడి నుంచి వెళ్లాడు. ఎక్కడికి వెళ్లినా మా అన్న సీఐ అంటూ పరిచయం చేసుకుంటూ అతని ప్రణాళికను మొదలు పెడుతుంటాడు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఏ పంచాయితీ అయినా తన వద్దకు వస్తే పరిష్కారం దొరుకుతుందని స్టేషన్ కు వెళ్లే అవసరం లేదని చెప్పుకొని తిరుగుతుంటాడు. ఇదే విషయం పై స్థానిక అధికారులు కు సైతం తలనొప్పిగా మారిందని తెలుస్తోంది.కొందరు కింది స్థాయి అధికారులు ఇతని తో మేము పడలేక పోతున్నామని పలువురి ముందు వాపోయాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తమ్ముడి అగడాల ను అరికట్టి మండల ప్రజలకి విముక్తి కల్పించి అతని పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నివాళులర్పించిన పలువురు నాయకులు

భీమదేవరపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త:

మాణిక్య పూర్ గ్రామంలో బుర్ర భరతుడు రాజయ్య చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఆదివారం రోజున బుర్ర రాజయ్య దశదినకర్మ కార్యక్రమానికి పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డిహాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోనాయకులు మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్,ఆదరి శ్రీనివాస్, దార్నా శ్రీనివాస్, మాచర్ల కుమారస్వామి, గన్ను శ్రీనివాస,డబ్బు శంకర్, మాచర్ల సదానందం, డాక్టర్ యదలాపురం తిరుపతి, బుర్ర రాజయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అశ్రునయనాల మధ్య ఆర్ఎస్ఎస్ నేత రేవా కోటేశ్వరరావు అంత్యక్రియలు

**ఘనంగా నివాళులు అర్పించిన ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలు**

వరంగల్ సిటీ నవంబర్ 30 ప్రభాతవార్త

వయోభారంతో ఆర్ఎస్ఎస్ నేత రేవా కోటేశ్వరరావు (92) వరంగల్ డాక్టర్స్ కాలనీలో శనివారం మధ్యాహ్నం కన్నుమూషారు. ఆదివారం వరంగల్ సికేఎం కళాశాల సమీపంలోని హిందూ స్మశాన వాటికలో స్వయం సేవకులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి ఆయన అంత్యక్రియలలో పాల్గొనడానికి ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బర్ల సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాచం రమేష్, ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, వనవాసి కళ్యాణ పరిషత్ అఖిలభారత కార్యకారిణి సభ్యులు కొరిగింజ రామచంద్రయ్య, భారతీయ కిసాన్ సంగ్ దక్షి ణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి దోనూరి రాము, సేవా భారతి ఎక్కా చంద్రశేఖర్, జాగృతి వారపత్రిక సహసంపాదకులు దుర్గారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత వ్యవస్థా ప్రముఖ్ గంటా తిరుమల్, క్షేత్ర ప్రచారక్ ప్రముఖ్ గొట్టిముక్కల భాస్కర్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యకారిణి సభ్యులు టి ఎస్ ఆర్. మూర్తి, నవయుగ భారతి ప్రాంత సహ సంయోజకులు రాంపల్లి మల్లికార్జున్, ప్రాంత సేవా ప్రముఖ్ గాజుల శివశంకర్, సంస్కృతి ఫౌండేషన్ సంయోజక్ కొంపర్ల రామ్మూర్తి, ప్రాంత శారీరక్ ప్రముఖ్ బాధరేని మధు, ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ సంఘ చాలక్ ప్రొఫెసర్ చిలకమారి సంజీవ, విభాగ కార్యవాహ ప్రొఫెసర్ గద్దె రమేష్, వరంగల్ మహానగర్ ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ డాక్టర్ బందెల మోహన్ రావు, బిజెపి నాయకులు ఎం .ధర్మారావు, టి. రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, సీతారాం నాయక్, బాకం హరిశంకర్, రాష్ట్ర సేవికా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ అరుణ, శ్రీ సరస్వతీ విద్యాపీఠం పాక రాజమౌళి రేవా కోటేశ్వరరావు భౌతిక కాయాన్ని దర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థిగా కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్ నామినేషన్

**బచ్చన్నపేట, నవంబరు 30 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర రెండవ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025 రెండో విడత ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 14న నిర్వహించే ఎన్నికలకు బచ్చన్నపేట మండలం కొన్నే కేంద్రంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ల అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ మొదలైంది. అనేక సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉండే సామాజికవేత్త, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ లు కొన్నే గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఆదివారం నామినేషన్ వేశారు. గ్రామంలో అనేక స్వచ్ఛంద సేవలతో ముఖ్యంగా, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి బాసటగా, ప్రతి పేదింటి పెళ్లిలో పెద్దన్నల, మృతి చెందిన ప్రతీఇంటికి పెద్ద కొడుకుల, వయోవృద్ధులకు చేతి కర్రల, ప్రతి ఇంటిలో ప్రజల దాహార్తి తీర్చే సుజల వాటర్ క్యాన్లలా, ప్రజల మనసులో కోడూరు ముందున్నారు. విజయం సాధించి కొన్నే గ్రామానికి సర్పంచిగా సేవలు అందించి గ్రామ అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా, కొన్నేను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన జీవితాశయంగా కోడూరు శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**జనగామ టౌన్, నవంబరు 30 ప్రభాతవార్త :**




దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం జనగామ జిల్లాశాఖ మొట్టమొదటి సమావేశం సీనియర్ ఉపాధ్యాయుడు అంబటి అంజయ్య అధ్యక్షతన ఆదివారం రైల్వే స్టేషన్ (పండ్లబడి) ప్రాథమికపాఠశాల ఆవరణలో నిర్వహించారు. సమావేశానికి హన్మకొండ, వరంగల్ జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు బిల్లమహేందర్, రాష్ట్రకమిట్ సభులు నర్సమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులమైన మనము ఆత్మస్థైరము, గుండె నిబ్బరము, అంకిత భావము, ఆత్మగౌరవముతో పనిచేసి సకలాంగులకంటే మనము దేనిలో తక్కువ కాదని, అన్నిరంగాలను ముందుంటే విధంగా పనిచేయాలని కోరారు. మనంచేసే పనిలో నైపుణ్యంతో పనిచేసి అద్భుతమైన ఫలితాలకోసం కృషి చేయాలని కోరారు. ఆతరువాత జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా అంబటి అంజయ్య, అధ్యక్షులుగా సయ్యద్ మునవర్‌పాషా, కార్య నిర్వాహక అధ్యక్షులుగా అనుముల కుమార్, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక యాదగిరి, బిట్లవేణుకుమార్, కోశాధికారిగా కె.సుధాకర్, ప్రచార కార్యదర్శులుగా బృంగికార్తిక్, ఉపాధ్యక్షులుగా కృష్ణవేణి, విజయ్‌పాల్‌రెడ్డి, యాదగిరి, కార్యదర్శులుగా నర్సింహులు, శ్రీనివాస్, రాధిక, సరిత, కార్యవర్గసభ్యులుగా కుమారస్వామి, శ్రీధర్, ఉపేందర్, కనకరాజ్ ఎన్నిక కాగా, ఎన్నికల పరిశీలకులుగా బిల్ల మహేందర్, నరసింహ వ్యవహరించారు.

## బుర్రకథ ప్రదర్శనలో రాణిస్తున్న కేయు ఉద్యోగి సదానందం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 30 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చాంబర్‌లో బోధనేతర సిబ్బందిగా పనిచేస్తున్న సదానందం కాళేశ్వరంలో బుర్రకథ ప్రదర్శన అద్భుతంగా చేశారు. తనకున్న అభిరుచి మేరకు బుర్రకథలలో ప్రాధాన్యం సంపాదించి వివిధ ప్రదేశాలలో ప్రదర్శన చేస్తూ అద్భుతంగా రాణిస్తూ గొప్ప గొప్ప వారిచే అభినందనలు అవార్డులు అందుకున్నారు. సదానందంను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కథకుడు సాంబయ్య, మరో కళాకారుని సుజాత పాల్గొన్నారు.

## నిబంధనలను అమలు చేయండి

**- డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ నితిన్**

**నర్మెట, నవంబరు 30 ప్రభాతవార్త :**



ఎన్నికల కమీషన్ విధించిన నియమ నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించాలని డీసీపీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. నర్మెట మండలకేంద్రం పంచాయతీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాన్ని ఆదివారం పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఎన్నికల కోడ్‌ను అతిక్రమించరాదని సిబ్బంది ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలకు అంతరాయాలు కల్పిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై నైనాల నగేష్, ఎంపీడీఓ కావ్య శ్రీనివాసన్, ఎంపీఓ వెంకట మల్లికార్జున్, కార్యదర్శులు కందకట్ల శ్రీధర్, శ్రీకాంత్ ,ప్రశాంత్, రిజ్వాన్, చలపతి పత్రాల స్వీకరణ అధికారులు ఉన్నారు.

## ఎన్నికల్లో తొలిరోజు 34సర్పంచ్ నామినేషన్‌ల దాఖలు

**బచ్చన్నపేట, నవంబరు 30 ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బచ్చన్నపేట మండలంలో ఆదివారం నామినేషన్ ప్రక్రియకు ఐదు క్లస్టర్ల వారీగా అధికారులు ఏర్పాట్లు చేయగా తొలిరోజు 34 సర్పంచ్ నామినేషన్లు దాఖాలు కాగా, 35వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో మమతబాయి తెలియ జేశారు. అందులో క్లస్టర్ల వారిగా సర్పంచ్ నామినేషన్ల దాఖాలు ఇలా ఉన్నాయి. పోచన్నపేట క్లస్టర్ లో పోచన్నపేట-3, చిన్నరామచర్ల -1, గోపాల్ నగర్-1, నక్కవాణిగుడెం-2, కొన్నె క్లస్టర్ లో కొన్నె-2, లింగంపల్లి -4, పడమటికేశ్వపుర్ క్లస్టర్‌లో పడమటికేశ్వపుర్-2, నాగిరెడ్డిపల్లి- 2, గంగాపురం- 2, మన్‌సాన్‌పల్లి- 3, బచ్చన్నపేట క్లస్టర్‌లో బచ్చన్నపేట-1, కట్కూర్-2, విఎస్ఆర్ నగర్-1, తమ్మడిపల్లి -1 కొడవటూరు క్లస్టర్ లో కొడవటూరు-1, కేసిరెడ్డిపల్లి- 2, బండనాగారం-2, లక్ష్మాపూర్-1 గా సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**- ఏసీపీ నితిన్**

**తరిగొప్పుల, నవంబరు 30 ప్రభాతవార్త :**

ఎన్నికల కమీషన్ విధించిన నియమ నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించాలని ఏసీపీ నితిన్ తెలిపారు. తరిగొప్పుల మండలకేంద్రంతో పాటు నర్సాపూర్ గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాన్ని ఆదివారం పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలకు అంతరాయాలు కల్పిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట సిఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జనగామ వార్త



## కాంగ్రెస్ గూటికి బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు

**నర్మెట, నవంబరు 30 ప్రభాతవార్త :**



బీజేపి మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజునాయక్ ఆదివారం కాంగ్రెస్ గూటికి చేరారు. డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. రెండు దశాబ్దాలకు పైగా పార్టీకి విశేష సేవలందిస్తూ రెండు పర్యాయాలు మండలశాఖ అధ్యక్షుడిగా, ఒకసారి జిల్లా కార్యదర్శిగా పార్టీకి సేవలందించిన ఆయన స్థానిక ఎన్నికల సమయంలో పార్టీని వీడడం మండలంలో చర్చనీయాంశమైంది. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మీ, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బైకాని రమ బాలరాజ్

**తరిగొప్పుల, నవంబరు 30 ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీ 2025 సాధారణ ఎన్నికలు రెండవ విడతలో భాగంగా డిసెంబర్ 14 న నిర్వహించే ఎన్నికలకు తరిగొప్పుల మండలం అంకుశపూర్ గ్రామంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ మొదలైంది. సామాజిక సేవాభావంతో అమ్మనాన్న పౌండేషన్ ద్వారా అనేక నిరుపేద కుంటుంబాలకు చేయూత అందించిన యువ నాయకుడు బైకని రమ బాలరాజు అంకుశపూర్ గ్రామకాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఆదివారం నామినేషన్ వేశారు. గ్రామంలో ఎంతోమంది పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ప్రజల గుండెల్లో నిలిచారు. సర్పంచ్‌గా విజయం సాధించి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన జీవిత లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని బైకని రమ బాలరాజ్ యాదవ్ తెలిపారు.

## రెండోవిడత నామినేషన్ల పర్వం ప్రారంభం

**నర్మెట, నవంబరు 30 ప్రభాతవార్త :**



సర్పంచి ఎన్నికల నేపథ్యంలో రెండో విడతలో భాగంగా మండలంలో ఆదివారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. గ్రామ పంచాయతీల పరిధిలో 17సర్పంచ్ స్థానాలు 148 వార్డు సభ్యుల స్థానాలు ఉన్నాయి. కాగా, నామినేషన్ పత్రాల స్వీకరణకు మండలంలో నాలుగు క్లస్టర్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వెల్దండ, గండిరామారం, హనుమంతపురంలలో సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కటి నామినేషన్లు దాఖలు అయ్యాయి. నర్మెట మాన్సింగ్ తండా పంచాయతీలకు ఒక్కొక్క వార్డు సభ్యుడు నామినేషన్లు వేశారని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నెక్కొండ,నవంబర్30,ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలని ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నెక్కొండ పట్టణంలోని వాసవి కల్యాణ మండపం లో మండల స్థాయి కార్యకర్తల సమావ్నేశ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లు ప్రజలకు వివరించాలని కోరారు అభివృద్ధి ద్యేయం గా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నదుకు ప్రజలు అభినందిస్తున్నారు వారి సహకారంతో రాబోయే అన్ని గ్రామలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీబలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలి అని కోరారు. ఈ సమావేశంలో



అధికార పార్టీకి ఓటు వేసి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేద్దాం అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పెండం రామానంద్ ,మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, డాక్టర్ పులి అనిల్ కుమార్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్ ,మాదటి శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్ , నర్సంపేట మున్సిపాలిటీమాజీ ఫ్లోర్లీడర్ వేముల సాంబయ్య, పాలయి రవి కుమార్, మాధవరెడ్డి ,మదాసి రవి, మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను, రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష, రాము, మహిళా మండల అధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, దూదిమెట్ల కో మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, దూదిమెట్ల కోలయ్య, కొత్తపెల్లి ర్నత్న, బొమ్మెరాబోయిన రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త



## మూర్చ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

నర్సంపేట, నవంబర్ 30, ప్రభాతవార్త




గ్రీన్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మూర్చ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరో ఫిజీషియన్ డాక్టర్ అమృత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ రోగికి మూర్చ వ్యాధి వచ్చినప్పుడు దగ్గరలో ఎలాంటి వస్తువులు ఉంచకూడదు అని చేతిలో ఇనప వస్తువులు పెట్టకూడదని అన్నారు. రోగికి మూర్చ వచ్చినప్పుడు మెదడు తన కంట్రోల్ లో ఉండదని అలాంటి అప్పుడు ఆ వస్తువులతో తనకు హాని జరగవచ్చు కావున ఏలాంటి వస్తువులు దగ్గర ఉంచకూడదన్నారు. మూర్చ వచ్చి తను స్పృహలోకి వచ్చాక వెంటనే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. బిపి కోసం మందులు వాడుతున్న రోగి డాక్టర్ను సంప్రదించకుండా బీపీ కంట్రోల్లో ఉందని మాత్రలు వేసుకోవడం మానొద్దని అన్నారు. మూర్చ రోగి సమయానికి వైద్యం అందుకోలేకపోతే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి మందగించడం నరాలు సచ్చుపడిపోవడం పక్షవాతం లాంటి జబ్బులకు గురవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు హాస్పిటల్ డైరెక్టర్లు గోనే యువరాజు బిరం నాగిరెడ్డి, అనంతగిరి రవి చారి, పిఆర్ఓలు రవి రెడ్డి, బాలకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన బీసీ శ్రేణులు

నర్సంపేట,నవంబర్ 30,ప్రభాతవార్త



హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు బీసీ జేఏసీ బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల నుండి మూడు కార్లు, ఒక బస్సులో 60 మంది బీసీ నాయకులు, మహిళలు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు మంచోజు సత్యనారాయణ, నర్సంపేట పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ సంఘం నాయకులు మద్దెల కొమురయ్య యాదవ్, చెన్నూరి స్వామి ముదిరాజ్, మరాటి కట్టయ్య, ఉప్పరి స్వామి ముదిరాజ్, అమ్మ రమేష్, నిమ్మనబోయిన ప్రభాకర్ ముదిరాజ్, అఖిల్, ఎంగళ సరోజన దూదిమట్ల కొమురుమల్లు, చుంచు స్వరూప, బయ్యు స్వర్ణ, మాటేటి శైలజ, అంకాల సుజాత, నాగెల్లి సులోచన, శారద, స్పందన లతో పాటు బీసీ సంఘం నాయకులు తరలి వెళ్లారు.

## నర్సంపేట ఎమ్మెల్యే అని కలిసిన పట్టణ సమాఖ్య ఓబీలు

నర్సంపేట,నవంబర్ 30,ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని శ్రీ సంతోషిమాత ఎస్ఎల్ఎఫ్, నూతన ఓబీలు ,ఆర్పీలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని నెలలుగా వస్తున్న కథనాల ప్రకారం శ్రీ సంతోషిమాత ఎస్ఎల్ఎఫ్ మాజీ అధ్యక్షురాలు ఎస్కే ఖాజాబీ అక్రమాలను అరికట్టి తనను ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలుగా తొలగించి నూతనంగా ఓబీ ఎన్నుకోవడానికి సహకరించిన నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి చేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది**

చెన్నారావుపేట,నవంబర్ 30,ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధిని విస్మరించిన అధికార కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు మండల కేంద్రం చెన్నారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న అధ్యక్షతన ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాలు నియోజకవర్గంను పట్టించుకోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడు నర్సంపేటకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి వర్సస్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండేళ్లలో గ్రామాలలో ఏమి అబివృద్ధి చేశారో చెప్పాలన్నారు. తాను ఎమ్మెల్యే ఉన్న హయంలో చెన్నారావుపేట మండలంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. కాగా వడ్ల బోనస్ ,సంపూర్ణ రుణమాఫీ, పెంచినా రైతు భరోసా, మహిళలకు, వృద్ధులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. కాగా కార్యకర్తలు నాయకుల ఐక్యంగా ఉండి గెలుపు లక్ష ్యంగా ఎన్నికల్లో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య, జున్నుతుల మహేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, బానోత్ గణేష్, మాదారపు శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్, మాజీ సర్పంచులు కుండే మల్లయ్య, హంస విజయరామరాజు, ములుక సాంబయ్య కవి, గట్ల రాంబాబు, కిష్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య, మెడబోయిన కుమారస్వామి, మూడు రమేష్, బోడ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో శివాని విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట,నవంబర్ 30,ప్రభాతవార్త



జిల్లాస్థాయి ఇన్స్పైర్, బాల వైజ్ఞానిక ప్రదర్శనలో శివాని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానం పాత్ర అమోఘమని విద్యార్థులు తరగతి గది ఓ ప్రయోగశాల కావాలని అన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీరామ్ కిరణ్, గంధం స్వాతి, దేవేందర్, కొనకంచి రామకృష్ణ, ప్రిన్సిపాల్ మణుగూరు సురేందర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ

దుగ్గొండి, నవంబర్ 30,ప్రభాతవార్త



రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా దుగ్గొండి మండలంలో తొలి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. మండల ంలోని 34 గ్రామ పంచాయతీలను 10 మేజర్ క్లస్టర్లుగా విభజించి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. మండలంలో మొత్తం 282 వార్డులు, 37,067 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 18,183 మంది, మహిళా ఓటర్లు 18,884 మంది ఉన్నారు. తొలి రోజు దాఖలైన నామినేషన్లు సర్పంచ్ పదవికి 7 నామినేషన్లు, వార్డు మెంబర్ పదవులకు 8 నామినేషన్లు స్వీకరించినట్లు పేర్కొన్నారు. స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 5 వరకు కొనసాగనుంది. రోజురోజుకూ పోటీ తీవ్రతరం కావడంతో అభ్యర్థుల రద్దీ పెరుగుతోందని అధికారులు తెలిపారు.

# స్కూల్ వ్యాన్ డ్రైవర్ల వేతనాలు చెల్లించాలి

**మద్దతు పలికిన అఖిలపక్ష నాయకులు**

**నేడు సమ్మెకు పిలుపు**

భూపాలపల్లి, నవంబర్30, ప్రభాతవార్త

ప్రవేట్ స్కూల్ వాహనాల డ్రైవర్ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం సమ్మెకు పిలుపు ఇచ్చారు. భూపాలపల్లి పట్టణంలో ఆదివారం అఖిలపక్ష నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ, కాంగ్రెస్, బీజేపీ, డిఎస్పి, టిఆర్పి, ఏఐటియుసి, విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఏఐఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్‌కుమార్, పిప్పాల రాజేందర్, గీస సంపత్, క్యాతరాజు సతీష్, కొత్తూరి రవీందర్, రవి పటేల్, వేముల శ్రీకాంత్, నేరేళ్ల శ్రీకాంత్, మట్టేవాడ సురేష్‌లు మాట్లాడుతూ ది కాకతీయ స్కూల్ వ్యాన్ డ్రైవర్స్, క్లీనర్స్ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్న క్రమంలో వారి డిమాండ్లను పరిష్కరించాలని ప్రవేట్ స్కూల్ యాజమాన్యంకు తెలియపరచటం జరిగిందన్నారు. వారి డిమాండ్లను పరిష్కరించని పక్షంలో సోమవారం చేపట్టే ఒక రోజు సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. డ్రైవర్‌లకు నెలకు 20 వేలు, క్లీనర్స్‌కు 10 వేల చొప్పున చెల్లించాలని, 12 నెలల జీతం అడ్వాన్స్ చెల్లించాలని, వారి పిల్లలకు ఉచితంగా విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు విద్యార్థుల తల్లిదండ్రులు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నాతరి ప్రదీప్, పువ్వాడ రాంబాబు, జైద నర్సింగ్, మీసాల శ్రీనివాస్, జైద మదు, బొల్లపల్లి అశోక్, ఓరుగంటి కిరణ్, ఎండి షఫీ, నేలి మొగిలి, దుబ్బాక సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గండ్రా మా గౌరవం సాంగ్‌ను విడుదల చేసిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, నవంబర్30, ప్రభాతవార్త



పీఎం న్యూస్ సమర్పించిన ఎంఎల్ఏ గండ్ర మా గౌరవం సాంగ్‌ను ఆదివారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (వీ) గ్రామానికి చెందిన పోతనగారి ప్రశాంత్ పీఎం న్యూస్ సమర్పించిన సాంగ్‌ను విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పీఎం న్యూస్‌ను ప్రజలు ఆదరించాలని, రాబోయే రోజులలో నియోజక వర్గ ప్రజల ఆశీస్సులు పొందాలని, ఈ సందర్భంగా ప్రశాంత్‌ను అభినందించారు.

## ఆదివాసీ కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

భూపాలపల్లి, నవంబర్30, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఆత్మీయత సేవా సొసైటీ ఆద్వర్యంలో ఆదివారం మేడారం పరిసర గ్రామాలకు చెందిన ఆదివాసీ కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సొసైటి ఆద్యక్షులు బయ్యాన మహేందర్ ఆదేశాల మేరకు మేడారం దగ్గరలోని ముసలక్కపేట, సారక్క గూడెం గ్రామంలో నివాసం ఉంటున్న 150 కుటుంబాలకు చలి తీవ్రతను తట్టుకునేందుకు దుప్పట్లు, పాత బట్టలు, అరటిపండ్లు, బిస్కట్‌లను దాతల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు మాటూరి క్రాంతికుమార్, పఠాన్ షాకీర్, ఫైండ్ల తిరుపతి, పాదం కుమారస్వామి, సెగ్గెం దేవేందర్, బండి శ్రీనివాస్, కర్ర శ్రీనివాస్, రూప్‌సింగ్, సంతోష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్**

చిట్యాల, నవంబర్ 30 ప్రభాతవార్త :

ప్రశాంతత వాతావరణం లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించుకోవాలని, జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. మండలంలోని చల్లగరిగ, తిరుమలాపురం, చిట్యాల, గ్రామాలలో నామినేషన్ ల ప్రక్రియ ను ఆయన సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటర్లు నేరుగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసే విద్యావంతులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం పోలీసులు, సిబ్బంది ఎల్లవేళలా సహకరిస్తారని పేర్కొన్నారు. నామినేషన్ ల గడువు లోపు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ లను వేసి అధికారులకు సహకరించాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా , ప్రశాంతత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకోవడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా గొడవలకు దిగితే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట సీఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, సెకండ్ ఎస్సై ఈశ్వరయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## మండలంలో పంచాయతీ ఎన్నికల కోసం నామినేషన్ ల స్వీకరణ

**సర్పంచ్ అభ్యర్థులు 20**

**వార్డు సభ్యులు 19 మంది దరఖాస్తుల దాఖలు**

చిట్యాల, నవంబర్ 30 ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండలంలో రెండో విడత నామినేషన్ ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండలంలో 26 గ్రామపంచాయతీలకు గాను నామినేషన్ల స్వీకరణ కోసం మండలంలో 8 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థుల నుండి 20 మంది తమనామినేషన్లను దాఖలు చేసినట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. అలాగే మండలంలో ఉన్న 218 వార్డు సభ్యులకు గాను 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయగా స్వీకరించినట్లు ఎంపీడీవో జయశ్రీ పేర్కొన్నారు. మండల కేంద్రంలో తౌటం లక్షి శ్రీ, కటుకూరి పద్మ లు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**మొగుళ్ళపల్లి ఎస్సై బోరగల అశోక్**


చిట్యాల (మొగుళ్ళపల్లి) నవంబర్ 30 ప్రభాతవార్త:



స్థానిక సంస్థ ల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బోరగల అశోక్ హెచ్చ రించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఎస్సై అశోక్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున సోషల్ మీడియాలో ప్రత్యర్థు లపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యర్థుల మనోభావాలు దెబ్బ తీసేలా దుష్ప్ర చారం చేసే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతరు ల మనోభావాలకు వ్యతిరేకంగా , వారికి హాని కలిగించే పోస్టులు షేర్ చేసినా నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. పోస్ట్ చేసిన వ్యక్తితో పాటు , గ్రూప్ అడ్మిన్ ను సైతం బాధ్యులను చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అశోక్ హెచ్చరించారు. ఎన్నికల ప్రశాంతత వాతావరణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మండల అధ్యక్షుడు

భూపాలపల్లి, నవంబర్30, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం ఆముదాలపల్లి గ్రామ వాస్తవ్యుడు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఇచ్చంతల విష్ణు, ఉప సర్పంచ్ ఇచ్చంతల స్వప్న భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు. అదే విధంగా భూపాలపల్లి మండలం రాంనాయక్‌తండా వాస్తవ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోరిక అమృత నాయక్ తదితరులు ఆదివారం మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోరిక జగన్‌నాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పోరిక ప్రేమ్‌సింగ్, పోరిక ప్రతాప్‌సింగ్, విస్లావత్ రాజ్‌కుమార్, సురేష్‌కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి పరామర్శ

భూపాలపల్లి, నవంబర్30, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డు ఎల్‌బినగర్‌లో పొత్కపల్లి కోంరయ్య ఇటివల మరణించగా, ఆదివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు కాంపల్లి శేఖర్, పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :





జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో సారంగాపూర్ మండల కేంద్రం, రేచపల్లి, లక్షీ ్మదేవిపల్లి గ్రామాలు పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. డిసెంబర్ 3 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాలలో రెండు రోజులపాటు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 350 విద్యార్థులు పాల్గొన్నారు. అందులో భాగంగా జగిత్యాల రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనపరిచారు. వ్యవసాయము సుస్థిర అభివృద్ధి సీనియర్ విభాగంలో వి.వంశీకృష్ణ రైతుల కోసం రూపొందించిన అగ్రి ఫిల్ అండ్ క్యారీ టూల్ రెండవ స్థానం,ఆరోగ్యము,పరిశుభ్రత జూనియర్ విభాగంలో సిహెచ్ .మహాత్ రూపొందించిన పర్యావరణ సహిత ఔషధ సమయసారని రెండవ స్థానం పొందింది. ఈ విద్యార్థులకు పిజిటి జువాలజీ సి.శివకృష్ణ గైడ్ టీచర్ గా వ్యవహరించారుఈ ప్రదర్శనలో కండ్లపల్లి మోడల్ స్కూల్ నుంచి గ్రీన్ ఎనర్జీ జూనియర్ విభాగంలో యాసర్ అబ్బాసి,సీనియర్ విభాగంలో ఎం.దినేష్ పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు.ఈ విద్యార్థులకు డీఈవో, జగిత్యాల లోని వివిధ మండలాలకు చెందిన ఎంఈఓ లు, జిల్లా సైన్స్ ఆఫీసర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను గైడ్ టీచర్ ను పాఠశాల ప్రిన్సిపల్ డి.సరితా దేవి, ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ .సతీష్,వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# లలితమాత ఆలయంలో మంత్రి వివేక్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ సర్పంచ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్,ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో మంత్రి వివేక్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి నిత్యం పేదలకోసం పరితపించే నాయకుడున్నారు.పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా,ఎమ్మెల్యే, మంత్రిగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అభివృద్ధి,అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి కొనియాడారు మంత్రి వివేక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కిషన్ రెడ్డి ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గంగారాం, మహేష్, రమేష్, శంకర్,మల్లయ్య, తిరుపతి, వనిత, స్వప్న, రోజా,భాగ్య, అపర్ణ, మధు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# ఎస్టీయూ బలోపేతానికి కృషి

**ఎస్టీయూ రాష్ట్ర నాయకులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ)లో వివిధ హోదాలలో సేవలం దించిన నాయకులు మచ్చ శంకర్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా, సీర్ణాంచ రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, శనిగరపు రవి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.సదానంద గౌడ్, జుట్టు గజేందర్ లు ఉత్తర్వులు జారీ చేశారుజిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానంద గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ గార్లకు తమ జిల్లా నాయకులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకుల ఎన్నికలతో ఉపాధ్యాయ సంక్షేమం, సంఘ బలోపేతం, సంఘ కార్యకలాపాల విస్తరణలో మరింత వేగం పొందుతుందని జిల్లా నాయకత్వం పేర్కొంది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాష్ట్ర బాధ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల కు కృతజ్ఞతలు తెలిపారు.

# భీమేశ్వర ఆలయంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమే శ్వర స్వామి ఆలయంలో గీతా జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. నాగిరెడ్డి మండపంలో ఉదయం 7.30గంటల నుంచి శ్రీ స్వామి వారికి ఏకాంతంగా మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, గీతాహోమం నిర్వహిం చారు. అలాగే శ్రీ స్వామివారి అనుబంధ ఆలయాల్లో అర్చనలు జరిపించారు. గీతా జయంతి సందర్భంగా ఈ నెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు మూడు రోజుల పాటు వేడుకలను నిర్వహించనున్నట్లు ఈఓ రమాదేవి తెలిపారు. చివరి రోజు పూర్ణాహుతి, కలశోద్వాసన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## వేములవాడలో ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు

### -గీతా జయంతిలో పాల్గొన్న వాకర్స్ క్లబ్ సభ్యులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



గీతా జయంతి సందర్భంగా వేములవాడ మండల పరిషత్ పార్కు ఆవరణలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో భగవద్గీత బోధించిన కృష్ణ పరమాత్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గీత బోధకులు కట్కం భూమయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భగవద్గీత ఆదర్శనీయమంగా మారిందని 18 అధ్యాయాలు 700 శ్లోకాలతో మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించిన గీతాసారమే భగవద్గీత అని అన్నారు. ప్రతి మనిషి భగవద్గీత సూచించిన మార్గాన్ని ఎన్నుకొని దాని దారిలోని నడిచి అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మరిపెల్లి సతీష్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం గుండెపోటుతో మస్కట్ దేశంలో మృతి చెందగాదయనీయమైన పరిస్థితిని చూసి ఆదివారం తన చిన్ననాటి మిత్రులు రుద్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి 2000-01 బ్యాచ్ మిత్రులు సతీష్‌కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లిన సతీష్ గుండెపోటుతోమరణించడం చాలా బాధకరనమన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సతీష్ కుటుంబాన్ని ఎవరైన దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్సి 2000-01 బ్యాచ్ మిత్రులు గడప వేణు, ఆకుల రవి, మ్యాకల శ్రీధర్, ఎల్లా గంగాధర్, లైశెట్టి గంగాధర్, దాసు మహేంధర్, దర్శనాప్రవీణ్, ఎలేశ్వరం అనిల్లలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎన్నికల అబ్జర్వర్లు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సిద్ధిపేట ఎన్నికల అబ్జర్వర్ హరిత, జగిత్యాల ఎన్నికల అబ్జర్వర్ బి.రమేష్ ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు అధికారులున్నారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణోత్సవం

చందుర్తి, నవంబరు 30: ప్రభాతవార్త



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో మోహినికుంట శ్రీలక్షీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయాన్ని బంతి పూలతో అలకరిం శ్రీ విష్ణు వాసవ నామ సంవత్స మార్గశిర బహుల దశమి ఆదివారం ఉదయం 1159 నిమిషాలకు స్వామివారి కళ్యాణోత్సవంను వేదికపై ఉత్సవమూర్తులను పెట్టి వేదమంత్రోర్చణల మధ్య కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా పండితులు సంపత్ కుమార్, ఆలయ వంశపారంపర్య అర్చకులు మూడపల్లి భద్రయ్య శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణాత్సవంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ కమిటి సభ్యులు ఆది శ్రీనివాస్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా స్వామివారి దర్శించుకుని పూజలు చేశారు.

## చలి వణికిస్తోంది

.వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడలో గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన చలి మూడు రోజుల నుండి వెనక్కిస్తోంది. రాత్రి పగలు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది చలి నుండి కాపాడుకునేందుకు భాజపా నాయకుడు ప్రతాప రామకృష్ణ ఉన్ని దుస్తులు ధరిస్తూ మంటకు కాచుకుంటున్నారు. రాత్రి 10 డిగ్రీల ఉష్ణోగ్రత కంటే తగ్గిపోతున్నాయి. దిత్వ తుఫాన్ కారణంగా చల్లటి గాలులు ఇస్తున్నాయి దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. చలి తీవ్రత కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉంది. చలి ఎక్కువగా ఉందని ప్రజలు స్వెటర్లు ధరిస్తూ ఇంట్లో హీటర్లు వాడుతూ చలి నుండి రక్షి ంచుకోవాలని రామకృష్ణ కోరారు.

## సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన

చందుర్తి నవంబరు 30: ప్రభాతవార్త



చందుర్తి మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ ల పరిశీలన అనంతరం సర్పంచులకు 86, వార్డు సభ్యులకు సంబంధించి 393 నామినేషన్లను ఆమోదించినట్లు చందుర్తి ఎంపీడీవో రాధ ఆదివారం తెలిపారు. మండలంలోని19 గ్రామాలలో సర్పంచ్ పదవులకు 113 నామినేషన్లు సమర్పించగా, ఒకే వ్యక్తి 23 సెట్లు వేయడంతో వాటిలో ఒక్క నామినేషన్ ని మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం సర్పంచ్ లకు 86 మంది నామినేషన్ లు, ఇదే విధంగా 174 వార్డ్ లకు వచ్చిన 397 నామినేషన్ లలో

# తొర్రూరు వార్త

## తొలి రోజు నామినేషన్లు ప్రారంభం

నర్సింహులపేట,నవంబర్3 ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే నర్సింహులపేట మండలంలో నామినేషన్ దాఖలు ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది.ప్రారంభ రోజునే అభ్యర్థులు ఆసక్తి చూపడంతో గ్రామ పంచాయతీ కార్యాలయల వద్ద ఎన్నికల సందడి నెలకొంది. నర్సింహులపేట మండల కేంద్రం నుండి రెండు,లోక్యాతండా నుంచి ఒకరు,పడమటిగూడెం నుండి మూడు,జయపురం నుంచి ఒకరు,నరసింహపురం బంజర నుంచి ఒకరు,కౌసల్యదేవిపల్లి ఒకరు, బొజ్జన్నపేట నుంచి రెండు నామినేషన్ పత్రాలు సమర్పించగా,తొలిరోజు మొత్తం సర్పంచ్ స్థానాలకు11మంది వేయగా,194 వార్డులకు గాను నలుగురు వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారుల సమక్షంలో ఎంపీడీవో రాధిక నామినేషన్ల స్వీకరణ,పరిశీలన కార్యక్రమాలు సజావుగా కొనసాగాయి.ఇంకా రెండు మూడు రోజుల్లో నామినేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు.పత్రాల పరిశీలన,అభ్యంతరాల స్వీకరణ, ఉపసంహరణ వంటి కార్యక్రమాలు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం కొనసాగనున్నాయని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## బోణి కొట్టిన బీఆర్ఎస్

### కమ్మరిపేట తండ సర్పంచ్‌గా ఏకగ్రీవం

### మండలంలో మొదటి ఏకగ్రీవం గ్రామ పంచాయతీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థి సర్పంచ్ గా గెలు పొందారు. కోనరావుపేట మండలంలో కమ్మరిపేట తండ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ గా మాలోత్ మంజుల ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వార్డు సభ్యులుగా భూక్య లక్షి ్మ మాలోతు లక్షీ ్మ మాలోతు తిరుపతి భూక్య చంద్రకళ లు ఏకగ్రీవమయ్యారు. గ్రామపంచాయతీ ఏర్పాటు జరిగిన రెండోసారీ జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 232 జనాభా గలిగిన కమ్మరిపేట తండా వాసులు తండాలో అభివృద్ధి జరిగేందుకు ఏకతాటిపైకి వచ్చి సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ మాలోత్ మంజుల మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న తండావాసులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు తండాను మండలంలోని అభివృద్ధి పథంలో ముందుంచుతమన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గానికి నాయకులు చల్మెడ లక్షీ ్మనరసింహారావు, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గోపు పరశురాములు అభినందనలు తెలిపారు.

# బ్యాలట్ బాక్సులొచ్చేసాయ్

**గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త**

మండలంలో పంచాయతి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పనులన్నీ నిర్దేశిత కార్యాచరణ ప్రకారం చకచకా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో గ్రామపంచాయతి ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూలు విడుదల చేసిన విషయం తెలిసిందే. మహబూబాబాద్ జిల్లాలో మొదటి దశలో నిర్వహించే మండలాల జాబితాల్లో గూడూరును కూడా చేర్చడంతో నవంబర్ 27న నోటిఫికేషన్ జారీ చేసి ఆరోజు నుండే మండలంలో నామినేషన్ల ప్రక్రియ చేపట్టి మూడు రోజుల్లో పూర్తి చేసారు. మొదటి దశ ఎన్నికల పోలింగ్ ఈనెల 11న (డిసెంబర్) జరగనుంది. మండలంలోని 41 గ్రామపంచాయతీలకు ఈ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండగా 41 సర్పంచ్, 354 వార్డు స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇందుకొరకు ఆయా గ్రామపంచాయతీల పరిధిలో వార్డుకొక పోలింగ్ కేంద్రం చొప్పున మొత్తం 354 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. కాగా పోలింగ్‌కు అవసరమైన బ్యాలట్ బాక్సులు ఆదివారం



మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయి. మొత్తం 467 బ్యాలట్ బాక్సులను అందుబాటులోకి తెచ్చి సిద్ధంగా ఉంచారు. సర్పంచ్, వార్డు సభ్యులకు వేరువేరు రంగులలో ఉండే బ్యాలట్ పేపర్లను పోలింగ్‌కు ఉపయోగించనున్నారు. పోలింగ్ అవసరాన్ని బట్టి మండలానికి 354 బ్యాలెట్ బాక్సుల అవసరం ఉండగా కొన్ని అదనంగా అందుబాటులో ఉంచేందుకు ఎక్కువ బ్యాలెట్ బాక్సులు మండలానికి తరలించినట్లు సమాచారం.




# నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి

**గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త**

మొదటి దశ పంచాయతి ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో ఆదివారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పంచాయతి ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా నవంబర్ 27 నుండి మూడు రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డుల స్థానాలకు నామినేషన్లు స్వీకరించేందుకు గాను 12 క్లస్టర్లు ఏర్పాటు చేసి ఆయా క్లస్టర్ కేంద్రాల్లో అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించారు. మండల వ్యాప్తంగా సర్పంచ్ స్థానాలకు 329, వార్డు స్థానాలకు 1048 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా ఆదివారం సదరు నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఆయా క్లస్టర్ కేంద్రాల్లో ఆదివారం ఉదయం నుండి రాత్రి 9 గంటల వరకు సంబంధిత ఆర్వోల ఆధ్వర్యంలో పూర్తి చేసారు. మండలంలోని బొల్లెపల్లి క్లస్టర్ పరిధిలోని మూడు గ్రామపంచాయతీల వార్డు స్థానాలకు దాఖలు చేసిన మూడు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. ఇక్కడ మినహా దాదాపు అన్ని క్లస్టర్ కేంద్రాల్లో ఒక్క నామినేషన్ కూడా తిరస్కరణకు గురి కాలేదని తెలిసింది. నోటిఫికేషన్ కార్యాచరణ ప్రకారం డిసెంబర్ 1న అభ్యంతరాల స్వీకరణ, 2న అభ్యంతరాల పరిష్కారం, 3న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అదే రోజు సాయంత్రం అంతిమంగా బరిలో నిలిచే అభ్యర్థులను ప్రకటించి వారికి ఎన్నికల గుర్తులు కేటాయించనున్నారు. ఆ మరుసటి రోజు నుండి పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ప్రచారం తర్వాత 11న పోలింగ్ నిర్వహించనున్నారు. నామినేషన్ల పరిశీలన సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాలు ఆదివారం అభ్యర్థులతో మరోమారు కిటకిటలాడిపోయాయి.

# 200304 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక.

**.కేసముద్రం,నవంబర్ 30, ప్రభాతవార్త...**



... కేసముద్రం మున్సిపాలిటీలోని విలేజ్ కేసముద్రం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 200304 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక వేడుకను అదే పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కు విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ సందర్భంగా కలుసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ... ప్రస్తుత పరిచయం చేసుకుంటూ చిన్ననాటి మరుపురాని జ్ఞాపకాలను మర్చిపోని అనుభూతులుగా చెప్పుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలతో మేము ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఆనాటి విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని అభిలాషించారు. అనంతరం ఉపాధ్యాయులు నారాయణ రావు, జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, మమతా, సురేష్, పుష్పలీల, లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, వసంత లను విద్యార్థులు గౌరవంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుభాష్, గాజగోని వీరన్న, మేకల సురేష్, దురేష్, నరేష్, అనిల్, రమేష్, సుదీర్, పరమేశ్వర్, నాగేష్, సరిత, మనీషా, యాకమ్మ, కవిత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**నవంబర్30(ప్రభాతవార్త)**



కాజిపేట్ మండల్ ధన్వంతరి మెడికల్ క్యాంపు బాపూజీ నగర్ ఎస్.ఎం క్లినిక్ ఆవరణలో అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. 50మంది రోగులకు పైగా పరీక్షి ంచారు. నడుము నొప్పి, కండరాల, నొప్పులు, మెడనొప్పి, కీళ్లనొప్పులు. తదితర వ్యాధులు కలిగిన వారు వచ్చి ఈ క్యాంప్ నందు డాక్టర్ చేత పరీక్షలు చేయించుకున్నారు. ఇలాంటి క్యాంపులను సంక్షేమ సంఘం ద్వారా ఇంకా అనేక నిర్వహిస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావిస్తామని వారు తెలియజేశారు.

# తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలి తీసుకుంది





**నవంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కేసీఆర్ దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ అమర వీరులకు నివాళులర్పిస్తూ ఆదివారం రోజున నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద నుంచి అదాలత్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వరకు బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షను తక్కువ చేసే కుట్రను కాంగ్రెస్ చేస్తోంది. కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చావు నోట్లో తలపెట్టి స్వరాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారు. అమరుల బలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ద్రోహి కాంగ్రెస్ పార్టీ, 60 ఏండ్ల గోస, వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టీ, 10 ఏండ్ల బీఆర్ఎస్, కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిచింది. 420 హామీలు, 6 గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, చింతం సదానందం, కార్పొరేటర్ సంకు నర్సింగ రావు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ ్మ నారాయణ, నాయకులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయీముద్దీన్, సదాంత్, ఖలీల్, కోటేశ్వర్ రావు, రాజు, ఎస్ కే మహమూద్, రామ్మూర్తి, రాకేష్ యాదవ్, ప్రశాంత్, వినయ్, సంజీవ్, వినీల్ రావు, శ్రీకాంత్ చారి, నరేంద్ర, సృజన్, సందీప్ యాదవ్, శేఖర్, సారిక, దేవమ్మ, పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి కి మాతృ వియోగం

**గూడూరు, నవంబర్ 30,ప్రభాతవార్త...**

గూడూరు మాజీ జెడ్పిటిసి, మహబూబాబాద్ జెడ్పి మాజీ కోఆప్షన్ సభ్యుదు ఎండి కాసిం మాతృవియోగానికి గురయ్యారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో నివాసముంటున్న ఆయన తల్లి ఎండి దౌలత్ బి (87) అస్వస్థత గురికాగా శనివారం మహబూబాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ఆదివారం రాత్రి ఆమె తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే.కేఆర్.నాగరాజు



**నవంబర్30(ప్రభాతవార్త)**

కాజీపేట్ మండల్ మడికొండ సుశీల్ గార్డెన్స్ నందు మెట్టుగుట్ట ఆలయ కమిటీ చైర్మన్, పైడిపాల. రఘుచందర్, బంధువులు తాందూరి, అ ఖిల, దిలీప్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్. నాగరాజు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 62వ డివిజన్ కార్పొరేటర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నవంబర్30(ప్రభాతవార్త)**



కాజిపేట్ మండల్ కాజిపేట్ సోమిడి 62వ డివిజన్, మంతుర్తి. ఐలయ్య నగర్ కాలనీ వాసులు, జక్కుల. రవీందర్ యాదవ్, 62వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో కాలనీ ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరా జాలి, కాంగ్రెస్ పార్టీలో చేరిన, సభ్య లు, ఉండా తి. రమేష్, మా మిడి. రాజయ్య, . ఐలయ్య, బిక్షపతి, సుధాకర్, సమ్మయ్య, కిరణ్, సందీప్, రవి, య ాకయ్య, సంజీవ్, రాములు, మంగ, మమత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మంచు దుప్పటి...

**-దట్టంగా అలుముకుంటున్న పొగమంచు..**

**-శ్వాసకోస వ్యాధులతో అవస్థలు పడుతున్న ప్రజలు**

**-పొగమంచుతో ప్రయాణం.. ప్రాణ సంకటం...**

**-మంచు కారణంగా నత్తనడకన సాగుతున్న ప్రయాణాలు**



**ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

ప్రతి సంవత్సరం శీతాకాలంలో పొగమంచు కారణంగా అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పొంగమంచు కారణంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచనలు చేస్తున్నా కానీ ప్రమాదాలు జరుగకుండా నిలుపుదల కావడం లేదు. గత కొన్ని రోజుల నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంచు దుప్పటి పొగమంచుతో అలుముకుంటుంది. దట్టంగా పొగమంచు అలుముకోవడంతో అత్యవసరంగా ప్రయాణాలు చేసేవారు నత్తనడకన చేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ముందుకు సాగుతున్నారు. పొగమంచు తీవ్రత పెరగడంతో పంటలపై చీడపీడలు ఆశించే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొగమంచు కారణంగా పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. పొగమంచుతో కూడిన దుమ్ము, ధూళి కణాలు శ్వాస ద్వారా ఊపిరితిత్తుల్లోకి వెళ్లడం వల్ల ఆస్తమా బాధితులు, పిల్లలు అస్వస్థతకు గురవుతున్నారు. ఇప్పటికే చిన్నపిల్లలు తీవ్ర దగ్గు, జలుబుతో సతమవుతున్నారు. వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నా కానీ తగ్గుముఖం పట్టడం లేదని తెలుపుతున్నారు.

**–ముంచే మంచుకు కారణం ఏంది..!?**

భూమికి దగ్గరగా గాలిలో ఉన్న నీటి ఆవిరి చల్లగా మారి చిన్న చిన్న నీటి బిందువులుగా మారినప్పుడు పొగమంచు ఏర్పడుతుంది. ఇవి గాలిలో తేలియాడే సూక్ష్మ నీటి బిందువులు. ఉష్ణోగ్రత, తేమ, గాలి నిరంతరత ఈ మూడు కలిసి పొగమంచు ఏర్పడటంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. గాలి వీయని సమయంలో పొగమంచు ఎక్కువగా ఉంటుంది. నదులు, చెరువులు, కాలువలు ఉన్న ప్రాంతాల్లో నీటి ఆవిరా ఎక్కువగా ఉండడం వల్ల పొగమంచు తీవ్రంగా కనిపిస్తుంది.

**–శీతలం ప్రయాణం ఎలా...**

శీతాకాలం వచ్చిందంటే చాలు..అనేక ప్రమాదాలు..ఎన్నో మరణాలు,,మరెన్నో దుర్ఘటనలు చూస్తూనే ఉంటాం. ఉదయం, సాయంత్రం ప్రయాణాలను శీతాకాలంలో నిషేధించడం అత్యుత్తమ మార్గం. పొగమంచు కమ్మినా ప్రయాణం తప్పనిసరి అనిపించిందా..మన కుటుంబం కోసం..మన కోసం అనేక జాగ్రత్తలు పాటించి తీరాల్సిందే. పొగమంచులో సురక్షితంగా ప్రయాణించడానికి వాహనదారులు తప్పక పాటించాల్సిన నిబంధనలను ట్రాఫిక్ నిపుణులు, పోలీస్ శాఖ అనేక సూచనలు చేశారు. పొగమంచులో ప్రయాణించేటప్పుడు ప్రమాదాలను నివారించిడానికి వేగం తగ్గించడం అత్యంత ముఖ్యం. గంటకు 40కిలో మీటర్ల వేగానికి మించి డ్రైవ్ చేయకూడదు. ఈనియమం పాటించడం వలన బ్రేకులు వేయడానికి అవసరమైన దూరం తగ్గి, ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు. లైట్ల వినియోగం విషయానికొస్తే ఖచ్చితంగా లో భీమ్ లైట్లను మాత్రమే ఉపయోగించాలి. హై-బీమ్ లైట్లు మంచు కాంతిని వెనక్కి పంపడం వలన దృశ్యత మరింత తగ్గుతుంది. వాహనానికి ఫాగ్‌లైట్లు(పసుపు రంగు లైట్లు) ఉంటే, వాటిని తప్పక వాడాలి. ఫాగ్‌లైట్లు రోడ్డును మరింత స్పష్టంగా చూపుతాయి. ఇతర వాహనాలతో దూరం పాటించడం తప్పనిసరి. సాధారణ దూరం కంటే రెట్టింపు దూరం ఉండడం వలన ఆకస్మాత్తుగా బ్రేక్ వేయాల్సి వచ్చినా సులభంగా నియంత్రించవచ్చు. మంచు దట్టంగా ఉన్నప్పుడు ఓవర్‌టేక్ ప్రయాణాలు ఎంతమాత్రం చేయకూడదు. ఇది ప్రాణాలకే ప్రమాదం. మన వాహనం ఆచూకీ ఇతరులకు తెలియజేయడానికి ప్రతి 30-40 సెకన్లకు ఒకసారి నెమ్మదిగా హరన్ ఇవ్వడం మంచిది. అలాగే వాహనం నెమ్మదిగా కదులుతున్నప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో హజార్డ్ లైట్లను(నాలుగు ఇండికేటర్లు) ఉపయోగించి వెనుక వస్తున్న వారికి సంకేతం ఇచ్చి జాగ్రత్త పడాలి.

**–అప్రమత్తతే కాపాడుతుంది..**

వీలైనంత వరకు వింటర్ ప్రయాణాలు నిలిపి వేసుకోవాలని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. ప్రయాణం తప్పనిసరి అయినప్పుడు ప్రతి వ్యక్తికి వేగం మీద స్వయం నియంత్రణ ఉండాలని, రహదారి మలుపుల వద్ద మరింత వేగం తగ్గించి సిగ్నల్ లైట్స్ వినియోగించాలని చెబుతున్నారు. జిల్లాలో రహదారి ప్రయాణం భద్రంగా జరిగేందుకు పోలీస్ శాఖ కూడా అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సత్య శారద**

**నల్లబెల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు నారక్కపేట, రుద్రగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణను పరిశీలించారు. జిల్లాలో రెండవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నాలుగు మండలాల్లో నేటి నుండి ప్రారంభమైనందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడిఓ శుభ నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ముగిసేవరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, నవంబరు 30 ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దుచేస్తున్నట్లు జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025నేపథ్యంలో మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దుచేయనున్నట్లు, సమస్యల దరఖాస్తులు అందించేందుకు ప్రజలు కలెక్టరేట్‌కు రావద్దని ఈసందర్భంగా ప్రకటన ద్వారా కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, దరకాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## వివాహ మహోత్సవలో పాల్గొన్న ఆరూరి

**నవంబర్30(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ లో మడికొండ గ్రామానికి చెందిన తాడూరి, హేమలత, మోహన్ కూతురు, అఖిల, దిలీప్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించిన ఆరూరి రమేష్



## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

**చిట్యాల, నవంబర్ 30 ప్రభాతవార్త:**



చిట్యాల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సంకీర్త్ తొలిసారిగా ఆదివారం సందర్శించారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ సందర్శించి, పరిశీలించిన ఆయన నూతనంగా బాధ్యతలు చేపట్టి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ అంతా కలియతిరిగి పలు సూచనలు చేశారు. పోలీసులు విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. ప్రధానంగా సివిల్ వ్యవహారాల్లో తల దూర్చరాదని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసుల అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ప్రధానంగా సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

